


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 207 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 24 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

## ప్రజాపాలనలో పూర్తిగా పడకేసిన ప్రజారోగ్యం

### -విష జ్వరాలతో జనం పరేషాన్ : కేటీఆర్



**అక్షరవిజేత హైదరాబాద్ :** ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు హయాంలో ప్రజారోగ్యం పూర్తిగా పడకేసిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్ర యంత్రాంగమంతా ప్రజారోగ్య వ్యవస్థను గాలికొదిలేయడంతో జనం విషజ్వరాలతో మంచం పట్టే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటిఆర్ బహిరంగ లేఖ రాశారు. గత ఎనిమిది నెలలుగా పారిశుధ్ధ నిర్వహణ పూర్తిగా దిగజారిపోయిందని, ఫలితంగా తీవ్రమైన దోమల బెడద కారణంగా డెంగీ, మలేరియాతోపాటు చికెన్ గున్యా లాంటి జ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అన్ని చోట్లా రోగుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడం ఆందోళన కలిగించే పరిణా మమని కేటీఆర్ పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజన్‌కు ముందే విష జర్వాలు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్న కనీస అవగాహన కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. ఫలితంగానే ఇప్పుడు ప్రజలంతా ఇలా విష జ్వరాల బారిన పడే దుస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. అధికారిక లెక్కల ప్రకారమే ఈ ఏడాదిలో దాదాపుగా 5,700 డెంగీ కేసులు నమోదయ్యాయని, కానీ అనధికారికంగా దీనికి పది రెట్లు ఎక్కువగా ఈ సంఖ్య ఉంటుందని తెలిపారు. డెంగీకి సరైన సమయంలో చికిత్స అందకపోవడం వల్ల ఒక్క డెంగీతోనే ఇటీవల దాదాపు 50 మంది చనిపోయారని, ఇందులో చిన్నపిల్లలు కూడా ఉండటం అత్యంత బాధాకరమన్నారు. మొన్నటికి మొన్న ఒక్క రోజులోనే డెంగీతో ఐదుగురు చనిపోయిన సంఘటన ప్రతిఒక్కరిని కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా విష జ్వరాల బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం, సరిపడా మందులు కూడా లేని కారణంగా జనం ప్రైవేట్ హాస్పిటల్స్ వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు ఆసుపత్రులు పేద, మధ్యతరగతి ప్రజల జేబులు గుల్ల చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అటు ఆరోగ్యం ఇటు డబ్బులు పోగుట్టుకుని జనం అవస్థలు పడుతుంటే.. పట్టించుకోవాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి రాజకీయ యాత్రలు చేయడం దారుణమని కేటీఆర్ దుయ్యబట్టారు. మరీ ముఖ్యంగా విజృంభిస్తున్న విషజ్వరాలతో పెద్దసంఖ్యలో చిన్న పిల్లలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతు న్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. అనేక చోట్ల బెడ్లు దొరకక అవస్థలు పడుతున్నారని, పిల్లల ఆరోగ్య సంరక్షణలో ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదని అని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన ఈ కీలకమైన అంశంలో కూడా ముఖ్యమంత్రి మొద్దు నిద్ర వీడటం లేదని, ప్రజారోగ్యంపై సీఎం స్థాయిలో నిరంతరం సమీక్షలు జరగని కారణంగానే వైద్యారోగ్య శాఖ ఈ స్థాయిలో విఫలమైందని స్పష్టం చేశారు. అత్యంత ప్రాధాన్యమైన ప్రజా ఆరోగ్యం అంటే ఈ ముఖ్యమంత్రికి పట్టింపు లేదా కేటీఆర్ నిలదీశారు. ప్రజల ఆరోగ్యంకన్నా తమకు తమ పార్టీ స్వప్రయోజనాలే ముఖ్యం అన్నట్టుగా కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తోందన్నారు.

ఇంకా ఎంతమంది డెంగీ సహా ఇతర విషజ్వరాలతో ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వంలో చలనం వస్తుందని కేటీఆర్ నిలదీశారు. విష జర్వాలు ప్రబల కుండా ఉండాలంటే ముందుగా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, దోమల బెడద లేకుండా ఇప్పటికైనా పటిష్ట చర్యలు తీసుకోవాలని కేటిఆర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలు, పురపాలికలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్లే ఈ ఏడాది సమస్య తీవ్రరూపం దాల్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అటు పంచాయతీలను, ఇటు పురపాలికలను పట్టించుకున్న నాథుడే లేడని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం దోమల నివారణ మందులు కొట్టేందుకు కూడా పైసలు ఇవ్వకపోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ఆరోగ్యం గాలిలో దీపంలా మారిందన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాకాలానికి ముందే ప్రజా రోగ్యంపై సమీక్షలు, ముందస్తు ప్రణాళికలు ఉండేవని, ప్రభుత్వ సన్నద్ధత వల్ల జ్వరాలు ప్రబలకుండా అన్నిరకాల చర్యలు తీసుకునే వారిమని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ముందుచూపు లేకపోవడం వల్లే రాష్ట్రంలో ప్రజారోగ్యం పతనావస్థకు చేరుకుందని కేటీఆర్ మండిపడ్డారు.

## సర్కార్ అంటే కూల్చివేతలు..

# ఢిల్లీ టూర్లేనా రేవంత్?



**అక్షరవిజేత తెలంగాణ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించటం.. అంచనాలకు తగ్గట్లే ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న రేవంత్ రెడ్డికి.. వచ్చీ రాగానే సవాళ్లు స్వాగతం పలికాయి. కాసుల గలగలలు కాకున్నా.. కొంతమేర లోటు ఉన్నా.. బండి లాగించేందుకు ఎలాంటి సమస్యలు ఉండవన్న భావనలో రేవంత్ ఉండటం.. అలాంటిదేమీ లేదంటూ ఖాళీగా దర్శనమిచ్చిన బొక్కసంతో షాక్ తినటం రేవంత్ వంతైంది. ప్రభుత్వానికి ఆదాయ మార్గాల్ని పెంచుకోవటంతో పాటు.. కుదేలైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒక దరికి చేర్చటమే లక్ష్యగా రేవంత్ వ్యవహరిస్తారన్న ప్రచారం జరిగింది. ఆ దిశగా కొంత కసరత్తు జరిగిన మాట వాస్తవం. అంతలోనే.. సార్వత్రిక ఎన్నికలకు తెర లేవటంతో పాటు.. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. దీంతో పాలనపై ప్రబావం పడింది. ఎన్నికల కోడ్ ఎత్తేసిన తర్వాత మళ్లీ పాలన ఒక గాడిన పడేందుకు కాస్తంత టైం తీసుకున్నారన్న ప్రచారం జరిగింది. అయితే. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలుఅలాంటిదేమీ లేదన్న విమర్శ ఇప్పుడు వినిపిస్తోంది. హైడ్రా పేరుతో తీసుకొచ్చిన ఒక కొత్త వ్యవస్థ బాగానే ఉన్నా.. అవసరానికి మించిన తొందరపాటు రానున్న రోజుల్లో రేవంత్ సర్కారును ఇబ్బందుల్లోకి నెడుతుందని చెబుతున్నారు. అక్రమార్కుల తోలు తీయటం మంచిదే అయినా.. బాధితులు మధ్యతరగతి.. ఎగువ మధ్యతరగతి వారు అవుతారన్న విషయాన్ని మిస్ అవుతున్నారు. నాలుగు కూల్చివేతలతో సంచలనంగా మారటం బాగానే ఉన్నా.. రానున్న రోజుల్లో వచ్చే చికాకులు ప్రభుత్వానికి కంట్లో నలుసులా మారుతాయని చెబుతున్నారు. కూల్చివేతలు తొలుత సంచలనంగా.. తర్వాతి రోజుల్లో వివాదాస్పదంగా మారి.. రాజకీయ రచ్చకు తెర తీసే వీలుంది. ఇప్పటికే రియల్ ఎస్టేట్ మార్కెట్ బాగా డౌన్ అయ్యిందన్న మాట పెరిగింది. రోజులు గడిచే కొద్దీ.. ఈ మాట రేవంత్ సర్కారుకు నెగిటివ్ గా మారింది. ప్రభుత్వం కొలువు తీరి దగ్గర దగ్గర ఎనిమిది నెలలు కావొస్తున్నా.. డెవలప్ మెంట్ విషయంలో ఇప్పటికి ఒక మార్కు పడలేదన్న విమర్శ ఉంది. ఇదిలా ఉంటే.. అదే పనిగా ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీకి వెళ్లటాన్ని తప్పు పడుతున్నారు. అయితే.. కూల్చివేతలు.. లేదంటే ఢిల్లీకి వెళ్లటం లాంటి వాటికే రేవంత్ సర్కారు పరిమితమవుతుందున్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికి బదులుగా డెవలప్ మెంట్ మీద ప్రభుత్వ ఫోకస్ ఎక్కువగా ఉందన్న భావన కలిగించటంలో వెనుకబడి ఉన్నారంటున్నారు. తెల్ల ఏనుగు లాంటి మూసీ ప్రాజెక్టు.. పేరుకు ఫ్యూచర్ సిటీ కానీ.. వాస్తవంలో దాన్ని ఏర్పాటు చేయటం అంత తేలికైన విషయం కాదన్న మాట అధికారుల నోటి నుంచే వినిపిస్తున్న పరిస్థితి. వేలాది కోట్ల రూపాయిలు ఖర్చు అయ్యే ప్రాజెక్టులను తలకెత్తుకునే కన్నా.. త్వరగా పూర్తై.. ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చే అంశాల మీద ఫోకస్ పెడితే బాగుండన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారీ ప్రాజెక్టులతో ఇమేజ్ తెచ్చుకునే కన్నా.. హైదరాబాద్ మహానగర పచ్చదనం.. పరిశుభ్రత.. తాగునీరు ఇబ్బందుల్లేకుండా చూడటం.. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం.. కొత్త ఫ్లైఓవర్ల నిర్మాణాల్ని వేగంగా పూర్తి చేయటం లాంటి అంశాల మీద ఫోకస్ పెడితే బాగుండన్న మాట వినిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ మరేం చేస్తారో చూడాలి.

## నల్లగొండ జిల్లాలో దారుణం..

### వైద్యుల నిర్లక్ష్యంతో కుర్చీలోనే ప్రసవించిన మహిళ




**అక్షరవిజేత నల్లగొండ :** నల్లగొండ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యంతో కుర్చీలోనే ఓ మహిళ ప్రసవించిన అమానవీయ ఘటన నల్లగొండ జిల్లా ప్రభుత్వ దదవాఖానలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..జిల్లాలోని నేరడుగొమ్మ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి అశ్విని గర్భిణి గురువారం రాత్రి పురిటినొప్పులతో జిల్లాలోని దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు వెళ్లారు. అక్కడ డాక్టర్లు లేరని.. నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని అక్కడి సిబ్బంది పంపించారు. దేవరకొండ నుంచి అంబులెన్స్‌లో నల్గొండ జిల్లా దవాఖానకు చేరుకున్నారు. ఇక్కడికి ఎందుకు వచ్చారని హాస్పిటల్ సిబ్బంది వారిని ప్రశ్నించారు. మూడో కాన్పు దేవరకొండలో చేయించక ఇక్కడి దాక రావడం ఏంటంటూ అసహనం వ్యక్తం చేస్తూ నిర్లక్ష్యం ప్రదర్శించారు. ఈ క్రమంలో అశ్వినిని బయట కుర్చీలోనే కూర్చోబెట్టారు నర్సులు. నొప్పులు వస్తున్నాయి అని చెప్పినప్పటికి ఎవరు పట్టించుకోలేదు. తీవ్ర నొప్పులతో బాధ పడుతూ అశ్విని కుర్చీలోనే డెలివరీ అయింది. కుర్చీ కింద తీవ్ర రక్త స్రావం కావడంతో అప్పుడు హాస్పిటల్ సిబ్బంది వచ్చి హడావుడి చేస్తూ పేషెంట్ పైనే ఆగ్రహం వ్యక్తం చేస్తూ తరువాత లోపలికి తీసుకెళ్లారు. ప్రస్తుతం తల్లిబిడ్డ క్షేమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ దారుణంపై అక్కడే ఉన్న ఇతర రోగుల బంధువులు, ఇతరులు వైద్యులు, సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి మరెవ్వరికి రాకూడదని, నిర్లక్ష్యం చేసిన వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి భర్త ఆంజనేయులు డిమాండ్ చేశారు. డ్యూటీలో ఉన్న డాక్టర్, నర్సులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణ చందర్ హుటాహుటిగా హాస్పిటల్‌కు తరలి వచ్చారు. ఘటనపై వివరాలు సేకరించారు. బాధ్యులపై చర్యల కోసం నివేదికను ఉన్నతధికారులకు అందజేస్తానని తెలిపారు.

## డీజీపీ జితేందర్‌ను కలిసిన మహిళా జర్నలిస్టులు



**అక్షరవిజేత హైదరాబాద్ :** డీజీపీ జితేందర్‌ను మహిళా జర్నలిస్టులు శుక్రవారం డీజీపీ కార్యాలయంలో కలిశారు. నిన్న కొండారెడ్డిపల్లిలో రుణమాఫీ కవరేజ్ కోసం వెళ్లిన మహిళా జర్నలిస్ట్ లపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేశారు. దోషులను గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్న రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి వెళ్లిన మహిళా జర్నలిస్టులపై పట్టపగలే దాడి జరిగింది. కాంగ్రెస్‌కు చెందిన దాదాపు 150 మంది వారిని చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించారు. ఇక్కడ మీకేం పని అంటూ దౌర్జన్యానికి దిగారు. వారు రికార్డు చేసిన దృశ్యాలు బయటకు రాకుండా మెమొరీకార్డులు లాక్కున్నారు. పట్టపగలు సినిమాల్లోని వీధి గూండాలను తలపించారు. విషయం పోలీస్ స్టేషన్‌కు చేరాక కూడా వారిపై వేధింపులు ఆగలేదు. పోలీస్ స్టేషన్‌లోనే ఓ వ్యక్తి జర్నలిస్టుల్లో ఒకరిపై దాడికి యత్నించాడు. అయినా పోలీసులు చోద్యం చూశారు. దీంతో బాధిత జర్నలిస్టులు శుక్రవారం డీజీపీని కలిసి పరిస్థితిని వివరించారు.......

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఆర్గానిక్ అగ్రికల్చర్

## –వివిధ డిప్లమా కోర్సులు దరఖాస్తుల ఆహ్వానం



అక్షర విజేత, తాండూరు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నందు వివిధ డిప్లమా కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తులు అనగా డిప్లమా ఇన్ అగ్రికల్చర్, ఆర్గానిక్ అగ్రికల్చర్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం కొరకు ఈనెల శనివారం 24.08.2024 రోజున ఉదయం 10:30 నిమిషాలకు ఎగ్జిబిషన్ సెంటర్ ఎదురుగా, వాటర్ టెక్నాలజీ సెంటర్, పి జె టి యస్, ఏ యు క్యాంపస్, రాజేంద్రనగర్ హైదరాబాద్,నందు నిర్వహించ బడును. కావున ఈ కోర్సుల్లో ప్రవేశం కోరుకునే అభ్యర్థులు పదవ తరగతి, ఉత్తీర్ణులై ఉండాలి. ఏకలవ్య ఫౌండేషన్ సేంద్రియ వ్యవసాయం పాలిటెక్నిక్ ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మరింత సమాచారం కొరకు http://www.pjtsau. edu. In%.ను సంప్రదించ గాళారు. సేంద్రీయ వ్యవసాయ కళాశాల జిన్గుర్తి కళాశాల యాజమాన్యం. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కొరకు: 9154795531

# క్యూఆర్టి క్విక్ రియాక్షన్ టీమ్స్ తో విధుల గురించి సమీక్ష సమావేశం



అక్షర విజేత సిద్దిపేట ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో, మరియు ధర్నాలు, రాస్తారోకోలు జరిగినప్పుడు చాలా త్వరగా రియాక్ట్ కావాలని విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని సూచించారు. జిల్లాలో ఎక్కడ ఏదైనా సంఘటన జరిగిన క్యూఆర్టి టీమ్స్ వెంటనే చేరుకోవాలని సూచించారు. ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు మనం ఉన్నామని భరోసా కల్పించాలని సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంకితభావంతో విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని గుర్తించి ప్రతి నెల రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలిపారు. డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, పూర్ణచందర్, రాజేష్, ఆర్ఎస్ఐలు వెంకటరమణ, రంజిత్, క్యూఆర్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవంలో కార్యక్రమంలో మొక్కలు నాటిన ప్రేరణ





అక్షర విజేత సిద్దిపేట వన మహోత్సవంలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని ఆదర్శనగర్ లో కమిషనర్ ప్రేరణ మొక్కలను నాటి వాటికి నీరు పోయటం జరిగింది. వన మహోత్సవంలో భాగంగా పట్టణంలో నాటుతున్న మొక్కలను, చెట్లకు పాదులు తీయడం, నీరు పట్టడం వంటి పనులను పరిశీలించారు. పెట్టిన ప్రతి ఒక్క మొక్క పెరిగేలా సంరక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.పట్టణమంతా ఇప్పటికే పచ్చదనంతో విలసిల్లుతోందనీ పట్టణ ప్రజలు సైతం మొక్కలను,చెట్లను సంరక్షిస్తున్నారని ప్రతిరోజు మన పరిసరాలలో ఉండే మొక్కలకు నీరు పోసి సంరక్షించాలన్నారు.

అనంతరం ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్ సతీష్ తో కలిసి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వార్డులో పర్యటిస్తూ ఇళ్లల్లో గాని, ఆరుబయట గాని నీరు నిల్వ ఉంచకూడదని నీటి నిల్వ వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయని కావున చుట్టు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

వార్డులో గల మురికి కాలువలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండడానికి ఆయిల్ బాల్స్ ని వేయించడం, మలాథిన్ పిచికారి చేయించడం జరిగింది. రోజు ఇంట్లో వెలువడే చెత్తను తడి,పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఉదయాన్నే వచ్చే మున్సిపల్ వారి చెత్త వాహనానికి అందించాలని ప్రజలకు సూచించారు.

సిద్దిపేట పట్టణంలోని అన్ని జంక్షన్ లను వాడుకలోకి తీసుకురావాలని యాదగిరి ఎ ఈ ని ఆదేశించారు. జంక్షన్లో ఉన్నటువంటి నిలువ నీటిని తొలగించి ప్రతిరోజు సాయంత్రం వేళ వాటర్ ఫౌంటెన్ నడిచేలా చూడాలని, జంక్షన్ చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలని, చెత్తను తొలగించాలని సిద్దిపేట పట్టణంలోని అన్ని జంక్షన్ లను వెంటనే వాడుకులోకి తీసుకురావాలని ఆదేశించారు.కార్యక్రమంలో యాదగిరి ఎ ఈ,మాధవి సానిటరీ ఇన్స్పెక్టర్. రమ్య సి ఓ ,దిలీప్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# నక్క రాజు ను పరామర్శించిన సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు



అక్షర విజేత సిద్దిపేట శుక్రవారం రోజు చిన్న కోడూరు మండలం కస్తూరిపల్లి గ్రామ అధ్యక్షులు నక్క రాజు తాతయ్య అనారోగ్యం తో చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను పరమచించడానికి వికలాంగుల విభాగం సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉడుత ప్రశాంత్ మీసం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం షరతుల్ లేకుండా రుణమాఫీ చెయ్యాలి

## – తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు



అక్షర విజేత మునగాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా ప్రకటించిన రుణమాఫీ ఇంకా 60 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని. వెంటనే రైతులందరికీ రుణమాఫీ షరతులు లేకుండా చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మునగాల డిప్యూటీ తాహశిల్దార్ సత్యనారాయణ కు మునగాల మండల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చేసిన వాగ్దానం. రైతులకు రుణమాఫీ ప్రకటించినట్లుగా రైతుకు రుణమాఫీ చెయ్యాలని కొన్ని తప్పిదాల వల్ల రైతులందరికీ రుణమాఫీ కాలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం షరతులను సడలించి పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలని. రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని అన్నారు. అట్లాగే వ్యవసాయ పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్న రైతులకు, రైతు భరోసా రైతు బంధు ఇంతవరకు ఇవ్వలేదని రైతులకు పెట్టుబడులకు సహాయం గా రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మండవ వెంకటాద్రి,పిచ్చయ్య, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం నాయకులు గోపిరెడ్డి మల్లారెడ్డి, అనంతు కోటి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం శుక్రవారం రోజున సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేకముగా గాజుల అలంకరణ

## శ్రీ సంతోషిమాత అమ్మవారి కథ వ్రత ఉద్యాపన పూజలో అధిక సంఖ్యలో హాజరైన భక్తులు.



అక్షర విజేత సిద్దిపేట : ఆలయానికి విచ్చేసి పూజలో పాల్గొన్న భక్తులకు, సాధారణ దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు శాశ్వత అన్నదాతల సహకారముతో ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ లో భాగముగా అందరికీ అన్నప్రసాదం అందజేశారు.కార్యక్రమములో ఆలయ పూర్వ పాలక మండలి సభ్యులు, కార్యనిర్వహణ అధికారి, శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు, శ్రీ సంతోషిమాత మాతృ మండలి సభ్యులు, సేవకులు మరియు భక్తులు పాల్గొన్నారు..

## పిల్లలను కాపాడబోయి తల్లి మృత్యువాత



**అక్షర విజేత సిద్దిపేట** పిల్లలను కాపాడబోయి తల్లి మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాలలో జరిగింది. ఎస్సై వీరేశం తెలిపిన వివరాలు. గురువారం ఐలమ్మ కోడలు రమ్య బట్టలు ఆరేస్తున్న క్రమంలో కరెంట్ తీగ తగిలి విద్యుత్ ఘాతానికి గురైంది. ఆమెను కాపాడేందుకు భర్త అనిల్ యత్నించగా కరెంట్ షాక్ కొట్టింది. ఐలమ్మ కూతురు శ్యామల సైతం వారిని పట్టుకుంది. తల్లి ఐలమ్మ కేకలు వేస్తూ వారిని లాగేందుకు యత్నం చేసి మృతి చెందింది.

## పంటలకు రక్షణ వలయంగా చీరెలు



**అక్షర విజేత సిద్దిపేట** ఓ వైపు ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలు అవస్థలు పడుతుంటే మరోవైపు అడవి పందులు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రాత్రి వేళలో అడవి పందులు గుంపులు గుంపులుగా వచ్చి మొక్కజొన్న, వరి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. అడవి పందుల బెడద నుంచి పంటలను రక్షించుకోవడానికి చిన్నకోడూర్ మండలంలో పలు గ్రామాల రైతులు పంట చేల చుట్టూ చీరలు కట్టి రక్షణ వలయంగా ఏర్పాటు చేస్తున్నారు.

## లలితా పరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



**అక్షర విజేత సిద్దిపేట** శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సిద్దిపేట పట్టణంలోని రాఘవేంద్ర నగర్ లలిత నగర్ కాలనీలో ఉన్న లలితా పరమేశ్వరి అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, స్వస్తివాచనం, అభిషేకం వంటి పూజలు చేసారు. పూజా కార్యక్రమాల అనంతర తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు.

## ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకేజీ చిల్లరేగిన మంటలు ఇద్దరికి గాయాలు

### తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలింపు





**అక్షర విజేత, తాండూరు** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో రెడ్డి ఘనాపూర్ గ్రామంలో ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకేజీ వల్ల అగ్ని ప్రమాదం సంబవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలు అయ్యాయి. శుక్రవారం రెడ్డిగణాపూర్ గ్రామానికి చెందిన పెద్ద కుర్వ దేవప్ప ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకేజీకి కారణంగా చిల్లరయిగిన మంటలలో పెద్ద కుర్వ దేవప్పతో పాటు అక్కడే ఉన్న మూత్తూమ్‌కు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని వెంటనే తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నూతన ఆర్ఓఆర్ 2024 ముసాయిదా బిల్లుపై చర్చ వేదిక కార్యక్రమం





**అక్షర విజేత సిద్దిపేట** ఈ వేదికలో ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి మరియు దుబ్బాక తాసిల్దార్ వెంకటరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఆర్ఓఆర్ 2024 ముసాయిదా బిల్లులోని 20 అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు, జర్నలిస్టులు మరియు ట్రెసా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు వేరువేరుగా మాట్లాడుతూ కొత్త చట్టంలో భూ రికార్డులు ఆన్లైన్లో పాటు ఆఫ్ లైన్ లో కూడా ఉంచాలని, రైతు కుటుంబం అన్నప్పుడు కుటుంబానికి సరియైన వివరణ పొందుపరచాలని, లీగల్ విల్ డీడ్ చేసినప్పుడు దానినే ప్రామాణికంగా చేసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని, ప్రైవేటు భూములతో పాటు ప్రభుత్వ భూములకు, దేవాదాయ భూములకు కూడా కాస్తుదారు ఉండాలని, రెవెన్యూ అధికారులు వివిధ పనులతో బిజీగా ఉంటారు కాబట్టి భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారాలు సబ్ రిజిస్ట్రార్ల ద్వారా మాత్రమే జరిగేలా చూడాలని, సవరణ రిజిస్టర్ ప్రజలకు అందుబాటులో ఉంచాలని, హిడెన్ ఫైల్స్ అనేవి ఉండరాదని, ధరణిలో జరిగిన పొరపాట్లను ఆర్డీవో ద్వారా పరిశీలించి.

సరి చేసే అధికారం కల్పించాలి, భూ సమస్యల శాశ్వత పరిష్కార వేదిక జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాలని, జవాబుదారితనంతో కూడిన విఆర్ఓ వ్యవస్థను మళ్ళీ ప్రవేశపెట్టాలని, క్షేత్ర స్థాయిలో రెవెన్యూ రికార్డులపై ఆజమాయిషీ తాసిల్దార్ వద్దనే ఉండాలని, రికార్డ్స్ కరెక్షన్ ఆప్షన్ ఆర్డీఓకు ఇవ్వాలని, విల్ డీడ్ చేసినప్పుడు సాక్షులను విచారించి రిజిస్ట్రేషన్ చేయాలని, మున్సిపల్ ప్రాంతాలలో నాలాలు చెరువులు కబ్జాకు గురి కాకుండా ఎఫ్టిఎల్, బఫర్ జోన్ మ్యాపులు రూపొందించాలని, అప్పీల్ అధికారాలు ఆర్డీఓకు జాయింట్ కలెక్టర్ కి పెట్టాలని, రెవిన్యూ కోర్టులకు బదులుగా రిటైర్డ్ జడ్జిలు / రిటైర్డ్ కలెక్టర్లు/ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్లతో ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని, ఆర్ఓఆర్ 2024 యాక్టును ధరణి రిఫరెన్స్ కు బదులుగా 2017 రికార్డు ప్రకారం రూపొందించాలని, వివాదాస్పద అంశాలను నిర్ణీత సమయంలోనే పరిష్కరించాలని, ఇప్పుడున్న సాదా బైనామా కేసులను ఆరు నెలల్లో పరిష్కరించి కొత్త సాధా బైనామాలు జరగకుండా చూడాలని, ఎన్ఐసీ ద్వారా ఆర్ఓఆర్ చట్టాన్ని అమలు చేయాలనే తదితర, సలహాలు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మాట్లాడుతూ తెలంగాణ నూతన ఆర్ఓఆర్ 2024 ముసాయిదా బిల్లు గురించి మేధావులకు, అడ్వకేట్ లకు, ప్రజా ప్రతినిధులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు, జర్నలిస్టులకు, ప్రజలకు అవగాహన కల్పించి చట్టంలో పొందుపరచవలసిన 20 అంశాలలో వారి నుండి సలహాలు, సూచనలు తీసుకోవడం కోసం చర్చ వేదిక నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ చర్చా వేదికలో మీరు ఇచ్చిన సలహాలు, సూచనలను ప్రతి ఒక్కటి రికార్డు చేయడం జరిగిందని ఆ వివరాలను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్ రామ్మూర్తి, కలెక్టరేట్ ఏవో రెహమాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ట్రెసా సభ్యులు, జర్నలిస్టులు, ప్రజలు మరియు రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో మహాధర్నా : యలమల గోపీచంద్



**అక్షరవిజేత, దేవరకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున దేవరకొండలో ఉన్నటువంటి పలు కళాశాలలో విద్యార్థులతో విద్యార్థుల సమస్యలపై భారీ ర్యాలీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ మాట్లాడుతూ యొక్క తెలంగాణ రాష్ట్రంలో దున్నపోతుపై వాన కురిసినట్టు వివరిస్తున్న ప్రభుత్వాలు మద్యం పైన ఉన్నంత శ్రద్ధ విద్యార్థులపై లేకుండా పోయింది గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను చిన్నచూపు చూడడంతో విద్యార్థి నిరుద్యోగులను ఐక్యమత్యం చేసి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆగస్టు 1నా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో మార్పు కోసం మహా యుద్ధం కథన భేరి కార్యక్రమం చేపట్టి విద్యార్థి నిరుద్యోగులు ఏకమై గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్ద దింపి ఈ యొక్క కొత్త ప్రభుత్వాన్ని తెచ్చుకున్నప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వం ఏర్పడి సుమారు 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఈ యొక్క ప్రభుత్వం సిగ్గుచేటు గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియాజ్ మెంట్ 8400 కోట్లు పెండింగ్లో ఉంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల పై భారం మోపుతున్న ఈ యొక్క ప్రభుత్వాలు సరైన సమయానికి స్కాలర్షిప్ల పడక విద్యార్థుల తల్లిదండ్రులు వారి తాళిని తాకట్టు పెట్టి చదివిస్తున్న దృష్టి మన తెలంగాణ రాష్ట్ర లో చూస్తున్నాం మరికొందరు విద్యార్థులు సరియిన సమయానికి స్కాలర్షిప్ రాకపోవడంతో విద్యకు దూరమైతున్న పరిస్థితి మనం చూస్తున్నాం అలాగే ప్రభుత్వం కళాశాలలో సరైన వసతులు లేకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థులు దోమలకు, పాములకు, తెల్లకు , తరగతుల స్లాబ్ పిచ్చులు ఓడిపోతున్నప్పటికీ విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్న రోజులను మనం చూస్తున్నాం అలాగే ప్రభుత్వ కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు అలానే పెండింగ్లో ఉన్నా గాని వాటిని నిప్పకుండా విద్యార్థులకు సరైన విద్య అందకపోవడం మనకు తెలిసిన విషయమే యూనివర్సిటీలలో వి సీ లు గా ఐపీఎస్ ఆఫీసర్స్ నీ నియమించడంతో వారికి యూనివర్సిటీల పట్ల సరైన అవగాహన లేకపోవడంతో యూనివర్సిటీలలో ఉన్నటువంటి సమస్యలు పెరుగుతున్నాయి కానీ తగ్గట్లేదు ఇప్పటికైనా ఈ యొక్క తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీలలో సరైన వి సి లను నియమించాలని మరియు ఈ యొక్క ధర్నా కార్యక్రమం డిమాండ్స్.

పెండింగ్ లో ఉన్న 8, 400 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలితెలంగాణ విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలిప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాల టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భరచేయాలి

ఈ నాలుగు డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని తెలియజేస్తూ ఇలానే విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ఈ నాలుగు డిమాండ్లను నెరవేర్చకపోతే రానున్న రోజు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఎం కె ఆర్ కళాశాల అధ్యక్షుడు దమ్ముజు అమితేష్, వి. కావ్య, సి. పవిత్ర, సి.అంకిత, కె. స్పంభవి,శివశంకర్,ఎస్. సంతోష్,శంకర్,ఆర్.తులసి రాథోడ్, వై. ప్రేమ్ కుమార్, ఆర్. బానుప్రసాద్, ఎన్. ప్రవీణ్,పి. ప్రేమ్ కుమార్, పి. విక్రమ్, ఏ. దయాకర్, ఎన్. అంజి, ఆర్. ప్రవీణ్ రాథోడ్, ఎస్ కె. అసిఫ్,బి. వినయ్, ఆర్. అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## దర్శకుడు వశిష్ట చేతుల మీదుగా మెగా ఫ్యాన్ చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** యువ దర్శకులు కిరణ్ వారియర్ దర్శకత్వం వహించిన మెగా ఫ్యాన్ చిత్రం తాలూకా పోస్టర్ ను విడుదలకు సిద్ధమవుతున్న మెగాస్టార్ చిరంజీవి చిత్రం విశ్వంభర చిత్ర దర్శకుడు వశిష్ట చేతుల మీదగా గురువారం రాజమండ్రిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మెగా ఫ్యాన్ చిత్ర దర్శకుడు కిరణ్ వారియర్ మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మా ఈ మెగా ఫ్యాన్ చిత్రం పోస్టర్ ను ఆవిష్కరించడం, అదీ మెగా దర్శకుడు విశిష్ట చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, అలాగే చిత్ర నిర్మాత శ్రీరామ నాయుడు మాట్లాడుతూ ఈ చిత్రంలో క్రాంతి పిక్చర్స్ అధినేత ఎన్వి రెడ్డి ప్రముఖ పాత్రలో నటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, ఈ చిత్రాన్ని వినాయక చవితి రోజున విడుదలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

# కొండాపూర్ గురుకులంలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం




**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** ధన్వాడ: ధన్వాడ మండలం కొండాపూర్ గురుకులంలో శుక్రవారం తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చంద్రయాన్-3 నమూనాను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సాంబ్యానాయక్, రాజా శ్రీనాథ్ రెబ్బా, సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు సంతోష్ నాయక్, శ్రీధర్ గౌడ్, అనిల్ సింగ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారాం మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని, సైన్స్ ను మానవాళి మనుగడకు ఉపయోగించాలని సూచించారు. చంద్రయాన్-3 విజయవంతమైన రోజును భారత ప్రభుత్వం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించడం ఇస్రో సహా శాస్త్రవేత్తలు అందరికీ గర్వకారణం అని చెప్పారు.

# గ్రామసభ కార్యక్రమానికి హాజరైన మంత్రి







**అక్షర విజేత బనగానపల్లె,** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం, టంగుటూరు గ్రామంలో నేడు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి స్థానిక నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా నేడు టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి ప్రకాశం పంతులు మరియు మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం టంగుటూరు గ్రామంలో ఉన్న వివిధ సమస్యలపై మంత్రి ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, స్థానికులతో చర్చించారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని గ్రామస్తులకు మంత్రి జనార్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడి గ్రామీణాభివృద్ధి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు భ్రష్టు పట్టిపోయాయని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 6 మందికి 9500 రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 06, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 మందికి ? 9,500/-వేల రూపాయల జరిమాన విధించారు

ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం

-ఏం ఎల్ ఎ గండ్ర సత్యనారాయణరావు.

-నేర నిరూపణ లో సి.సి. కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయి ఎస్పి కిరణ్, కారే

- కెమెరాల నిఘా నీడలో మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగాపురం గ్రామం



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా భూపాలపల్లి డి. ఎస్ .పి. సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్, ఏస్ ఐ అశోక్ లు రంగాపురం గ్రామంలో సీసీ కెమెరాల ఉపయోగం అవసరం పై అవగాహనా కల్పించగా గ్రామలో ఉన్న ప్రజా ప్రతినిధులు, గ్రామల పెద్దలు, ట్రాక్టర్ ఓనర్స్, ఆటో డ్రైవర్లు, కిరాణా షాపు యజమానులు, ప్రజాప్రతినిధుల అందరు చందాలు వేసుకొని సహకారంతో 5,00,000 రూపాయలతో గొల్లపల్లి గ్రామంలో 50 సిసి కెమెరాలు గ్రామా ప్రధాన కూడళ్లలో మరియు ఎంట్రీ/ ఎగ్జిట్ ప్రదేశాలలో, గ్రామ పంచాయతీ ఆఫీసు దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం రోజున

జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మండల ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో కలసి ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..... రంగాపురం గ్రామం ప్రజలు ఐకమత్యం తో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకొన్నందుకు అందరికి అభినందనలు తెలిపారు. అందరు కలిసి మెలిసి ఉండి గ్రామం అభివృద్ధి కి, పరిశుభ్రమైన గ్రామం గా ఏర్పాటుకి సహకరించు కోవాలని అన్నారు. గ్రామం అభివృద్దే మా ద్యేయం, ప్రజల క్షేమం మా లక్ష్యం అన్నారు. గ్రామం లో ఏలాంటి అవసరాలు, గ్రామం అభివృద్ధి కొరకు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారించడం జరుగుతుంది అన్నారు. తర్వాత వాటి మేయింటనేన్స్ ను గ్రామ పంచాయతీ కార్యదర్శి చూసుకోవాలి అని తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, వ్యాపార వాణిజ్య సంస్థ వేత్తలు,కిరాణం షాప్స్, ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు, కుల సంఘాల పెద్దలు, సభ్యులు , ట్రాక్టర్ యజమానులు,యూనియన్ సభ్యులు ,ఆటో యజమానులు, యూనియన్ సభ్యులు , మరియు ఇతర వ్యాపారస్తులు, గ్రామస్తులను అభినందించారు.సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే తెలపాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు.సీసీ కెమెరా ల ఏర్పాటు కు కృషి చేసిన డి. ఎస్ .పి. సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్, ఏస్ ఐ అశోక్ లని ఎస్పీ అభినందించారు.

# ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి



**అక్షర విజేత మరిపెడ:-** రహస్య 28 జీవోతో సిపిఎస్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయుల మెడకు చుట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని వాగ్దానం చేసి మ్యానిఫెస్టోలో పెట్టి నాలుగు రాష్ట్రాల్లో రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంలో కూడా తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచి ఉద్యోగ,ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగు నింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ హర్జన ఉపాధ్యాయులు మంగీలాల్, కవిత,వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి,సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి ఏఐటీయూసీ డిమాండ్..




**అక్షర విజేత/మరికల్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 54,200 మంది మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ డిమాండ్ చేశారు.

కార్మికుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఇచ్చిన రాష్ట్ర సమితి పిలుపుమేరకు నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి గారికి కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా 54,200 మంది మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని గత పాలకులు కార్మికులను పట్టించుకోలేదని కట్టు బానిసల్లాగ వెట్టిచాకిరి చేస్తూ అనేక ఆందోళనలు, పోరాటాలు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు.

ప్రస్తుత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 10 వేల రూపాయల వేతనం పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీని వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా కార్మికులకు పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని, వంట పాత్రలు, కోడి గుడ్లు సిలిండర్లు, ప్రభుత్వమే సరఫరా చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ కార్మిక హక్కులైన పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, 5 వేల రూపాయల పెన్షన్ ల తోపాటు కార్మికుల ఏకరూప దుస్తులు (యూనిఫాం) ఇవ్వాలని, గుర్తింపు కార్డులు అందజేయాలని,కార్మికుల పట్ల రాజకీయ జోక్యాలని నివారించాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు జమీర్,లక్ష్మి, చిన్న సాయమ్మ, భీమమ్మ, పెద్ద సాయమ్మ, రాములమ్మ, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ధ్యేయం



**గోపాలపురం మండలం అక్షర విజేత,** గ్రామాల అభివృద్ధికి నాయకులు అధికారులు సమన్వాయంతో అభివృద్ధి చెయ్యాలి అని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఎంజి ఎస్ ఆర్ ఎస్. గ్రామాల అభివృద్ధి పనులు సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. సభకు హాజరైన ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు. మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యపై అధికారులు దృష్టి సాధించి పరిశీలించేందుకు కృషి చెయ్యాలని అన్నారు. గ్రామ సభను ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షుడు రంగుల సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ద్వేయంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను ఉపయోగించుకుని అభివృద్ధి ద్వేయంగా కృషి చెయ్యాలని పేర్కొన్నారు. ఎం ఆర్ ఓ ప్రదీప్ మాట్లాడుతూ కథ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్.ఆర్. జి సి లో ఆడిట్లో నిధులు దుర్వినియోగం అయినట్లు రుజువైతే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడంతోపాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదాయాన్ని దుర్యోగం చేసిన అటువంటి వారిపై కలెక్టర్ ఆదేశాలతో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ బాబు. బిజెపి మండల అధ్యక్షుడు గల్లా శ్రీను, వాసు, నాని, దాసర రవి, సాలు రేగులయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏపీ రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా : కంచర్ల అచ్యుతరావు



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** ఆంధ్రప్రదేశ్ లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని ప్రముఖ పారిశ్రామికవేత్త, చలనచిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు అన్నారు, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ H -228. చైర్మన్ గా ఏకగ్రీవంగా అచ్యుతరావును ఎన్నుకున్న సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ స్థిరపడి అభివృద్ధి చెందాలని అప్పుడే చలనచిత్ర కార్మికులు కు మేలు కలుగుతుందని, ఆదిశగా ప్రభుత్వం కృషి చేయాలని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 24 క్రాఫ్ట్స్ సభ్యులు అందరి జీవనోపాధి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు, అలాగే ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు తొరం రాజా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందడానికి 24 క్రాఫ్ట్స్ సభ్యులు సంక్షేమం అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని కంచర్ల అచ్యుతరావు గారిని చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏపీ చలనచిత్ర పరిశ్రమ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు కొండపల్లి అప్పారావు, ప్రధాన కార్యదర్శి చవళ మురళీకృష్ణ,సలాది గణేశ అచ్యుత రామస్వామి, ముత్తుకూరు నరసింహులు, వీరికి నరసింహారావు, పోలుదాసు రంగనాయకులు, పూల శ్రీను, ముళ్ళపూడి రాధా, చెన్నుపల్లి పుష్ప,యర్రం శెట్టి దుర్గాభవాని, ముద్దన సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## మదర్ తెరిసా పాఠశాల డైరెక్టర్ ఎన్జీవో భువనేశ్వరి



**అక్షర విజేత మందమర్రి** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మదర్ తెరిస్సా పాఠశాల డైరెక్టర్ ఎన్జీవో భువనేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం విద్యార్థులకు ఆమె అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు. యువత ఆకర్షితులు కావద్దని సూచించారు గంజాయి వల్ల మత్తుకు బానిసలై జీవితాలు నాశనం అయిపోతాయని పేర్కొన్నారు .

మత్తు పదార్థాలకు గంజాయి కి దూరంగా ఉండటం వల్ల మెరుగైన సమాజం నిర్మించుకోవచ్చు అని అన్నారు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చవచ్చని సూచించారు విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థానంలో స్థిరపడాలని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో. అనర్థాలు పెరిగే అవకాశం. ఉంటుందని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు.తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్,ఆర్,ఎస్ , పునరుద్ధన



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** మరికల్ పట్టణ కేంద్రంలో 1000 రూపాయలు ఎల్ఆర్ఎస్ కట్టినటువంటి యజమానులు
మరికల్ గ్రామంలో ప్లాట్లు కొనుగోలు చేసిన గ్రామ ప్రజలు,మరికల్ గ్రామంలో గల రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజా ప్రతినిధులు,వ్యాపారస్తులు, మరికల్ గ్రామంలో ప్లాట్లు కొనుగోలు చేసి వెయ్యి రూపాయలు ఎల్ .ఆర్ .ఎస్.కట్టిన ప్రతి ఒక్క ఫ్లాట్ యజమాని మీ దగ్గర ఉన్నటువంటి ప్లాటు డాక్యుమెంట్లు తీసుకొని ఎల్. ఆర్. ఎస్. క్లియర్ చేసుకోగలరని తెలియజేయనైనది. ఇట్టి విషయమై మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి గాని,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గాని, ఇరిగేషన్ ఏ ఈ.లను సంప్రదించవలసిందిగా, ఇట్టి విషయాన్ని పత్రిక ముఖంగా ప్రతి ఒక్కరికి తెలియజేశారు.కావున వారి ప్లాట్లను రెగ్యులరైజ్ చేయడానికి సహకరించవలసిందిగా గ్రామ ప్రజలు,మండల ప్రజలు అందరిని కోరనైనది. ఇట్టి విషయమై మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, లేదా పంచాయతీ సెక్రెటరీ, లేదా ఏఈ ల సంప్రదించిచ వలసిందిగా కోరనైనది.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు "బాదం ప్రవీణ్" జన్మదిన వేడుకలు



**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువా'తో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొగిల రాంబాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, ఉల్లేరావు శ్రావణ్, రాజు, నరేష్, రమేష్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్,ఆర్,ఎస్ , పునరుద్ధన...



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** మరికల్ పట్టణ కేంద్రంలో 1000 రూపాయలు ఎల్ఆర్ఎస్ కట్టినటువంటి యజమానులు
మరికల్ గ్రామంలో ప్లాట్లు కొనుగోలు చేసిన గ్రామ ప్రజలు,మరికల్ గ్రామంలో గల రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజా ప్రతినిధులు,వ్యాపారస్తులు, మరికల్ గ్రామంలో ప్లాట్లు కొనుగోలు చేసి వెయ్యి రూపాయలు ఎల్ .ఆర్ .ఎస్.కట్టిన ప్రతి ఒక్క ఫ్లాట్ యజమాని మీ దగ్గర ఉన్నటువంటి ప్లాటు డాక్యుమెంట్లు తీసుకొని ఎల్. ఆర్. ఎస్. క్లియర్ చేసుకోగలరని తెలియజేయనైనది. ఇట్టి విషయమై మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి గాని,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గాని, ఇరిగేషన్ ఏ ఈ.లను సంప్రదించవలసిందిగా, ఇట్టి విషయాన్ని పత్రిక ముఖంగా ప్రతి ఒక్కరికి తెలియజేశారు.కావున వారి ప్లాట్లను రెగ్యులరైజ్ చేయడానికి సహకరించవలసిందిగా గ్రామ ప్రజలు,మండల ప్రజలు అందరిని కోరనైనది. ఇట్టి విషయమై మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, లేదా పంచాయతీ సెక్రెటరీ, లేదా ఏఈ ల సంప్రదించిచ వలసిందిగా కోరనైనది.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**-పేట జిల్లా కలెక్టర్ సీక్త పట్నాయక్.**



**అక్షర విజేత/ మరికల్..** నారాయణపేట జిల్లా ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఎల్ఆర్ఎస్ ( లే అవుట్ రెగులలైజేషన్ స్కీం) దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం శివారులో గల 374, 375 సర్వే నంబర్ల లో ఓ యజమాని తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తు ను ఆ స్థలం వద్ద ఎల్ ఆర్ ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమాని ప్లాట్ కు ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ కొలతలు చేయించి కలెక్టర్ కు చూపించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా ఎలా పరిష్కరిస్తారని విషయాన్ని కలెక్టర్ కు ఫోన్ ద్వారా చూపించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఎంపికలను ఒక్కొక్కటిగా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల నివేదికలను తీసుకోవాలని జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారికి ఆమె సూచించారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తు కు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలని ఆమె తెలిపారు.

## గౌరారం ఆంజనేయస్వామి కి జలాభిషేకం




**అక్షర విజేత పిట్లం.** గౌరారం లో గ్రామ ప్రజలు అందరూ కలిసి వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకొని ఆంజనేయస్వామి గర్భగుడిని నీటితో ఆంజనేయ స్వామివారికి జలాభిషేకం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ సమయానికి వర్షాలు బాగా కురిసి పంటలు చేతికిచ్చే వి ఈసారి కూడా వరుణ దేవుడు కరుణించాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలందరికీ చల్లగా ఉంచాలని గ్రామ ప్రజలందరూ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమంతరావు పటేల్, మాజీ సర్పంచ్ అనసూయ శంకర్, నాయకులు జూపాల శంకర్ , భజన కమిటీ, కోంద్ర విటల్ అంజయ్య, హనుమాన్లు, శంకర్, రేంజర్ల సాయిలు, గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్నగూడెంలో గ్రామసభ



**అక్షర విజేత, దేవరపల్లి.** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామపంచాయతీలు వద్ద గ్రామసభలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామసభ యర్నగూడెం బహుళ ప్రయోజన భవనం వద్ద సర్పంచ్ బొంతా భారత్ బాబు అధ్యక్షతన నిర్వహించారు

ముందుగా ఆంధ్రకేసరి మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఉపాధిహామీ కూలీలకు వేతనం ఆలస్యం అవుతుందని కూలీ తక్కువ పడుతుందని గ్రామంలో పారిశుధ్యం నిర్వహణ సరిగాలేదని సిసి రోడ్లు నిర్మాణం అసంపూర్ణంగా వున్నాయని పాలకుంట గొల్లకుంట స్మశాన వాటికలు అభివృద్ధి చేయాలని గ్రామస్తులు పాలపాటి వెంకటగిరి తదితరులు ఆరోపించారు.జాతీయఉపాధిహామీ చట్టం గూర్చి వాటి అమలు సద్వినియోగం తదితర అంశాలను ఏపిఎం శ్రీనివాసరావు వివరించారు శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అందించిన 40లక్షల రూపాయల గ్రాంట్ వ్యయంతో నూతనంగా 5సిసీ రోడ్లకు ప్రతిపాదన పంపామని పారిశుధ్యం పట్ల ప్రజల సహకారం అవసరమని సర్పంచ్ బొంతా భరత్ బాబు అన్నారు.కార్యక్రమంలో నరహరిశెట్టి రాజేంద్రబాబు ఎంపీటీసీ సభ్యులు గంగవరపు రత్నావతి బొంతా చినబాబు తెదేపా నాయకులు బొల్లిన విజయభాస్కర్ గద్దే శ్రీనివాస్ మండ సుబ్బారావు పాలపాటి వెంకటగిరి జనసేన నాయకులు బళ్ల రాము పోతుల కనకరాజు వార్డ్ సభ్యులు బొల్లిన రత్నావళి పుట్టా పాపారావు సచివాలయ కార్యదర్శి గారపాటి రవికుమార్ ఆశా అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పిట్లం గిరిజన మోర్చా కమిటీ ఎన్నిక



**అక్షర విజేత పిట్లం** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గిరిజన మోక్ష కమిటీని శుక్రవారం మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు లకావత్ గోపాల్ సమక్షంలో ఎన్నికను నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా మదన్ నాయక్, ఉపాధ్యక్షుడు మెగావత్ చందు, కడవాత్ రమేష్, ప్రధానకార్య దర్శి నునావత్ రాందాస్, కోశాధికారి పి. భారత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోక్ష సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరిస్తా. అబ్దుల్ అజీజ్.



**అక్షర విజేత మందమర్రి** ప్రైవేటు పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తానని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని సూచించారు ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలు మరియు ప్రైవేటు ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన సూచించారు ఈ సందర్భంగా మందమర్రి మండల ట్రస్మా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మందమర్రి మండల ట్రస్మా అధ్యక్షునిగా వి. శ్యాం కుమార్ గ్రేస్ లిటిల్ హార్ట్స్ డైరెక్టర్. ప్రధాన కార్యదర్శిగా లతా శ్రీ లతా కోచింగ్ సెంటర్ మందమర్రి . ట్రెజరర్ గా . జోసేఫ్ స్కూల్ సారంగ రావులను నియమించారు ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సమ్మిరెడ్డి మరియు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాజేంద్ర పానీ మరియు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ డి రామకృష్ణ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది



**అక్షర విజేత నంగునూరు:-** నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో 12 సంవత్సరాల పాటు ఉన్నత పాఠశాలలో చదువు చెప్పి బదిలీ వెళ్ళిపోతున్న వీరారెడ్డి కి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు గోవర్ధన్ ఘనంగా సన్మానం చేసినారు ఈ సందర్భంలో నంగునూరు జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు గ్రామ పెద్దలు కత్తుల చంద్రారెడ్డి డాకురి భాస్కర్ రెడ్డి పరకాల శ్రీనివాస్ రెడ్డి పులగుట్ల కనకా రెడ్డి బెదురు మల్లేశం బంగారి నరసింహులు ఆదిమూలం మైసయ్య వీరా రెడ్డి గారు పిల్లలకు 50 మందికి ప్యాడ్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది వీరారెడ్డి కి స్కూలు తరపున ఊరు తరపున అతనికి ఘనంగా సన్మానం చేసి వేడుకలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది

## నిజాం వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు షాహిద్ షోయబుల్లాఖాన్

### -ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జబ్బర్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** నేను దేశం కోసం మరణిస్తున్నందుకు నాతో పాటు మీరు సంతోషించాలి" అని చెప్పిన వీరుడు సోయాబుల్లాఖాన్. వనపర్తి జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ నగర్ లో పార్టీ కార్యాలయంలో సోయాబుల్లాఖాన్ 76 వ వర్ధంతి నిర్వహించి ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జబ్బర్ సోయాబుల్లాఖాన్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూలి మరణశయ్య మీదినుండి తల్లి,దండ్రులకు, భార్యకు హితబోధ చేయడం అనేది వీరులకే సాధ్యం.

హైదరాబాద్ సంస్థానంలోని దొరల,దేశ్ ముఖ్ ల, రజాకార్ల ఆగాడాలను,నిజాం నిరంకుశ పాలనను సవాల్ చేస్తూ నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించిన ధీరుడు షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పురవ్వ షోయబుల్లాఖాన్ ను నిజాం ప్రభుత్వం దారుణంగా హతమార్చింది.నేడు షోయబుల్లాఖాన్ 76వ వర్ధంతి.ఈ సంధర్భంగా 1920 అక్టోబర్ 17న ఖమ్మం జిల్లా సుబ్లేడ్ లో జన్మించాడు.తండ్రి .షోయబ్ బొంబాయిలో ఇంటర్మీడియట్ వరకు చదివి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి జర్నలిజంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. భూస్వాముల,దొరల,దేశ్ ముఖ్ ల రాక్షసత్వాన్ని ఎదురిస్తూ హైదరాబాద్ సంస్థానంలో రగల్ జెండాలు ఎత్తుకొని దోపిడి సాగదంటూ సామాన్యుడు సాయుధుడై సమరం సాగిస్తున్న రోజులవి.సరిగ్గా అప్పుడే గుండెల నిండా ప్రజాస్వామ్య కాంక్షతో, దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో ఉస్మానియా క్యాంపస్ నుంచి షోయబుల్లా ఖాన్ డిగ్రీ పట్టా చేతపట్టుకొని బయటకొచ్చాడు.

షోయాబుల్లాఖాన్‌కు అజ్ఞాత వ్యక్తుల నుండి బెదిరింపు లేఖలు రాసాగాయి.ఆ బెదిరింపులను ఆయన ఏ మాత్రం ఖాతరు చేయలేదు.చివరకు రయ్యత్ పత్రిక కూడా పాలకవర్గాల ఆగ్రహానికి గురై మూతపడింది. ఆయన అధైర్యపడలేదు.ప్రజల పక్షంగా నిరంకుశ పాలకుల విరీద పోరాటం సాగించాల్సిందేనని షోయాబుల్లాఖాన్ నిశ్చయించుకున్నాడు.స్వయంగా జాతీయ పత్రికను ఆరంభించడానికి పూనుకున్నాడు.

తల్లి,భార్యలపై ఉన్న నగలు అమ్మి రామకృష్ణారావు ఇళ్ళు అద్దెకు తీసుకుని ఇమ్రోజ్ అనే ఉర్దూ దినపత్రికను ప్రారంభించాడు.ఇమ్రోజ్ ప్రథమ సంచిక 1947 నవంబరు 15న విలువడింది.ఆర్ధిక ఇబ్బందులు చుట్టుముద్తున్నా,ఇమ్రోజ్‌ను ప్రజల పత్రికగా తీర్చిదిద్దాడు.నిజాం నిరంకుశత్వం, ఉన్మాదుల మతదురహంకారం మీద తిరుగులేని సమరం కొనసాగించాడు.

బుల్లెట్లఅయినా షోయబుల్లాఖాన్ తగ్గలేదు.సత్యాన్వేషణలో ప్రాణాలు పోవడం గర్వించదగ్గ విషయమన్నాడు.

ఆగస్టు 22 అర్ధరాత్రి వరకు కాచిగూడ చౌరస్తాలోని ఇమ్రోజ్ పత్రిక ఆఫీసులో పని పూర్తి చేసుకుని నడుస్తూ లింగంపల్లిలోని తన ఇంటికి బయలు దేరారు షోయబుల్లాఖాన్,ఆయన బావమరిది ఇస్మాయిల్ ఖాన్.చప్పల్ బజార్ కు చేరగానే అకస్మాత్తుగా పదిమంది నిజాం ప్రభుత్వ గూండాలు షోయబుల్లాఖాన్ పై విరుచుకుపడ్డారు.తన రాతలతో నిజాంకు,దొరలకు చెమటలు పట్టించిన ఆ ధీరుని చేతులను నరికేశారు.భయమంటే తెలియని ఆ గుండెలపైకి బుల్లెట్ల వర్షం కురిపించారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ చేతులు నరికారు. తుపాకీ చప్పుళ్లు విని స్థానికులు బయటకురావడంతో దుండగులు పారిపోయారు.

నెత్తుటి మడుగులో ఉన్న షోయబుల్లాఖాన్ ను ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చిన షోయబుల్లాఖాన్ "మరణం అనివార్యం, చావునుండి ఎవరు తప్పించుకోలేరు.ఆ మరణం ఒక మంచి లక్ష్యం కోసమైతే గర్వించాలి.నేను దేశం కోసం మరణిస్తున్నందుకు నాతో పాటు మీరు సంతోషించాలి" అని తల్లి, దండ్రులకు, భార్యకు చెప్పాడు.మిత్రులతో ఇమ్రోజ్ పత్రికను కొనసాగించాలని కోరాడు.ఇరవై ఎనిమిది సంవత్సరాల యుక్త వయస్సులోనే ఎంతో మనోధైర్యం, పరిణితి ప్రదర్శించాడు. దేశంలో భాగ కావాలని కోరు ఉదాత్తమైన భావాలు కలిగి ఉండ సాధారణమైన . అలాంటి త్యాగమూర్తుల సందేశం నేడు దేశానికి ఎంతో అవసరం.మత విశ్వాసాలకు అతీతంగా యువతీ,యువకులందరికి ఆయన ఆదర్శనీయుడు. దేశంలో ప్రస్తుతం మతోన్మాద శక్తులు పెట్రేగి లౌకిక ప్రజాస్వామిక విలువలను సవాల్ చేస్తున్నాయి. తెలంగాణలో షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భాన్ని కూడా మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు మతోన్మాదులు వాడుకుంటున్నారు. కార్యక్రమంలో ఆవాస్ జిల్లా కార్యదర్శి కాజా, రైతు సంఘం కార్యదర్శి బాల్ రెడ్డి ,ఐద్వా ఉపాధ్యక్షురాలు ఉమా,ఆశన్న,వెంకటస్వామి, రవి,నవీను కాజా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ ఈ యు ఆధ్వర్యంలో బ్లాక్ డే



**అక్షర విజేత పిట్లం** పిట్లం మండల శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ డే నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సిపిఎస్ విధానాన్ని అమలుపరిచిన జీవో నెంబర్ 28 ప్రతుల దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సభ్యులు పాల్గొన్నారు.

# డీకే తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

## -అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చిన విజయ్ కుమార్, గ్రామ ప్రజలు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** స్టేషన్ ధారూర్ గ్రామ పంచాయితీకి అనుబంధ గ్రామంగా ఉన్న డీకే తండాను గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మా గ్రామంలో 520 మంది జనాభా ఉందని స్టేషన్ ధారూర్ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉండడం వల్ల ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని ఇట్టి విషయాన్ని వికారాబాద్ మాజీ శాసనసభ్యులు గతంలో అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రస్తావించడం జరిగిందని మండలంలో లక్ష్మీ నగర్ తండా, కొండాపూర్ కుర్దు,తిమ్మా నగర్, డీకే తాండ గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటుకు గతంలో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం లక్ష్మీ నగర్ తాండ,కొండాపూర్ కుర్దు,గ్రామాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించడం జరిగిందని డీకే తండాను కూడా గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బాల్ రాజ్,జైందర్,బాబురావు, రాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత అధికారులదే - అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఇంటికి చేర్చే భాధ్యత అదికార్లపై ఉందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు-2024 ముసాయిదా బిల్లు, ఎల్ఆర్ఎస్ పై అవగాహణ కార్యక్రమంతో పాటు జిల్లాలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అదికారులను ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ... సామాన్య ప్రజానిక సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు స్నేహపూర్వకంగా , సమన్వయంతో, కలిసికట్టుగా పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు రెండు కళ్ళల్లాగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో జిల్లా ఎంతగానో అభివృద్ధి దిశగా వెళ్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు, విద్యారంగా అభివృద్ధితో పాటు 400 కోట్ల నిధులతో అనంతగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూపకల్పన గావించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రం ఎంతో ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యవసాయం, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని సభాపతి తెలిపారు. వర్షాల వల్ల పంట నష్టం జరిగినట్లయితే నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి నెల ముఖ్యమైన శాఖలపై సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సమీక్ష నిర్వహించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లాలో చేపడుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సభాపతి తెలిపారు. వర్షాకాలంలో చెరువులు, కుంటలు ఎన్ని నిండాయి, ఎన్ని ఎకరాలకు సాగునీరు ఇవ్వగలుతామో క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదికలను సమర్పించాలని స్పీకర్ అధికారులను ఆదేశించారు. పశు సంపదను సంరక్షించుకునే బాధ్యతలో భాగంగా పశువులకు వాక్సినేషన్ కు చర్యాలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. గురుకుల పాఠశాలలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో



మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు మంచి నీటిని సమృద్ధిగా అందేలా, స్వచ్ఛమైన నీటిని అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగ్నా నది ద్వార మంచి నీరును అందించే దిశగా మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య, విద్యుత్తు, మైనింగ్, అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనులు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన పనులపై సమీక్షించారు. అవగాహణ, సమీక్షా కార్యక్రమంలో పార్లమెంటరీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి , శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, పరిగి, తాండూర్, చేవెళ్ల శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య , అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ కమిషనర్ లు మంజుల రమేష్, స్వప్న పరిమల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల అభివృద్ధి.. ఊరు బాగు మీ చేతుల్లోనే ఉంది..

**అక్షరవిజేత,భీమవరం :** పల్లెలే దేశ ప్రగతికి పట్టుకొమ్మ లన్న మాటలను గత వైకాపా ప్రభుత్వం విస్మరించిందని, గ్రామాల్లో కనీస స్థాయిలోనూ మౌలిక సదుపాయ కల్పన జరగలేదని, పంచాయతీరాజ్ శాఖ కు రావలసిన నిధులు దారి మళ్ళించారని, దీనితో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని రాయలం గ్రామ టిడిపి జనసేన నాయకులు అన్నారు. రాష్ట్రంలో పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం "స్వర్ణ గ్రామ పంచాయితీ" పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా శుక్రవారం భీమవరం మండలం రాయలం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు అనంతరం గ్రామసభలో పాల్గొన్న పంచాయతీ సెక్రెటరీ మరియు గ్రామ ఇంచార్జ్ టిడిపి సీనియర్ నాయకులు కోళ్ల రామచంద్ర రావు మాట్లాడుతూ పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం విధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చునని. ఊరు బాగు కోసం ప్రతి ఒక్కరూ భాగస్వా ములు అయ్యి గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రణాళికలు తయారు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జనసేన నాయకులు టౌన్ సెక్రటరీ పత్తి హరివర్ధన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల



అభివృద్ధికి బాటలు వేసేలా నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. రాయలం గ్రామం లో కమ్యూనిటీ భవనం, గ్రంథాలయం పనులు చేపట్టాలని గ్రామ సభ నుంచి వినతి పత్రాలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి కూటమి గ్రామ నాయకులు గ్రామస్తులు జనసంఖ్యలు వీర మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ బిచ్కుంద మండల కేంద్రంలో క్షేత్రస్థాయి పర్యటన

## -ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించి విధులను బాధ్యతగా నిర్వహించాలి.. కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్





**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రాన్ని సందర్శించారు. ఐటిఐ కళాశాల, కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల, రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం,ఎంఎల్ఎస్ పాయింట్, ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు చేరుకొని కళాశాలలో ఉన్న సమస్యలను ప్రిన్సిపాల్ కు అడిగి తెలుసుకున్నారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అక్కడినుండి కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజన పథకాన్ని, విద్యార్థులకు అందిస్తున్న నిత్యవసర సరుకులు, ఆహార పదార్థాలు, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పక్కనే ఉన్న రైతు వేదికలో వ్యవసాయ అధికారులకు రుణమాఫీ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న కొంతమంది రైతులు తమకు రుణమాఫీ అయిన బ్యాంకు అధికారులు కొత్త రుణాలు ఇవ్వడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వ్యవసాయ అధికారులకు బ్యాంక్ అధికారులతో మాట్లాడి రుణాలు ఇచ్చే విధంగా చూడాలన్నారు. అనంతరం పల్లె ప్రకృతి వనం సందర్శించి మినీ ట్యాంక్ బండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు హెచ్చరించారు. అక్కడినుండి నేరుగా ఎంఎల్ఎస్ పాయింట్ కు చేరుకొని నిలువ ఉంచిన బియ్యాన్ని పరిశీలించారు. మేలురకం బియ్యం పంపిణీ చేయాలన్నారు. అనంతం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యుల గురించి ఆరా తీశారు. గ్రామస్తులు ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని, కొన్ని కొన్ని సార్లు ఆసుపత్రిలో మందులు కూడా లభించమని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సమస్యలని పరిష్కరించాలని కలెక్టర్ వైద్యాధికారులకు హెచ్చరించారు. ఆసుపత్రిలో ఎక్స్రే రూమ్ మూసి ఉండడం చూసి,ఎందుకు మూసి ఉందని అడిగి తెలుసుకున్నారు. తొందర్లోనే ఆసుపత్రిలో ఎక్స్రే కూడా తీయాలని డాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా విధులు నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డిఓ,డిపిఓ,ఏడిఏ, బిచ్కుంద తహసిల్దార్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు తీర్చాలి



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల తహసిల్దార్ కి మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ యువ నాయకులు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికుల ఆడబిడ్డల పరిస్థితి చాలా అధ్వానంగా తయారయిందని, కిరాణా షాపుల ముందు సరుకుల కోసం వెళితే కిరాణా షాపు యజమాని ఉద్దెర లేదు అంటున్నారు. ఎందుకంటే ముందు బకాయిలు ఉన్నాయి అవి తీర్చికనే మీకు మళ్ళీ ఇస్తామని వారికి చెప్తున్నారు. అయినా పిల్లల కోసమే అప్పు సప్పు తీసుకొచ్చి పిల్లలకు అన్నం పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వం భరోసాని ఇవ్వాలని అన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల యొక్క పెండింగ్ బిల్లులు, మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడం కోసం ముందు వారికి ఏవైతే హామీలు ఇచ్చారు వాటన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మరికల్ ఆది హనుమానుల ఉత్సవాలు



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** మరికల్ మండల కేంద్రంలోని జిన్నారం గ్రామ సమీపం దగ్గర ఉన్న ఆది హనుమాన్ ఉత్సవాలు నేడు జరుగుతున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరిగే ఆది హనుమాన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ఇట్టి ఆది హనుమాన్ ఉత్సవాలకు మరికల్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా చూడాలని వారు కోరారు.

## మావుళ్ళమ్మ దేవస్థానంలో శ్రావణ శుక్రవారం పురస్కరిం చుకుని వరలక్ష్మి వ్రత పూజలు



**అక్షరవిజేత,భీమవరం :** శ్రావణ శుక్రవారం సందర్భంగా భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో సంప్రదాయబద్ధంగా వరలక్ష్మి వ్రత పూజలను నిర్వహించారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షణలో అలయ ప్రధా నార్చకులు మద్దిరాల మల్లిఖార్జునశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 1108 మంది భక్తులచే సాంప్రదాయబద్ధంగా వేద మంత్రాలతో పరలక్ష్మి వ్రత పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు వీర, జాకెట్, పసుపు, కుంకుమ, గాజులను దేవస్థానం పంపిణి చేసింది. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముడుమాల్ గ్రామానికి డిఎస్పీ



**అక్షర విజేత కృష్ణ** కృష్ణ మండలకేంద్రంలో కృష్ణ పోలీస్ స్టేషన్ లో ఈనెల 19 వ తేదీన ఎస్సి ఎస్టి కేసు నమోదు కాగా అట్టి విచారణలో భాగంగా శు క్రవారం సాయంత్రం నారాయణపేట డిఎస్పి ఎన్ లింగయ్య ముడుమల్ గ్రామాన్ని సందర్శించి, అక్కడి ప్రజలతో మరియు బాధితుల వద్ద మాట్లాడి ఎస్సీ ఎస్టీ కేసును విచారించారు. అట్టి కేసులో నిందితులుగా ఉన్న వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పి లింగయ్య తెలిపారు ఈ కార్యక్రమం లో కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ మరియు పోలీసు సిబంది పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**అక్షర విజేత నర్సంపేట/** ఖానాపురం మండలం అశోకనగర్ కు చెందిన కీ??శే?? పిన్నింటి సురేందర్ రావు శ్రీమతి మంగాదేవి ల కుమారుడి రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులు చి “శ్రీకర్ రావు అఖిల లను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

ఈ కార్యక్రమంలో పిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,ప్రముఖ వైద్యులు డా?? మోహన్ రావు, ఖానాపురం మండల మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కే ఆర్ కు జేఎన్టీయూకే బెస్ట్ పెర్ఫార్మింగ్ అవార్డ్




**అక్షరవిజేత,భీమవరం :** ఈ నెల 20వ తేదీన జరిగిన కాకినాడలో జరిగిన జవహ ర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ( జె ఎన్ టి యు కె) విశ్వవిద్యాలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా బెస్ట్ పెర్ఫార్మింగ్ అవార్డు ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు అందించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ గా తను ఉన్నత ఉద్యమండలి చైర్మన్ డాక్టర్ కె మోహన్ రావు, జేఎన్టీయూకే ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ చేతుల మీదుగా అవార్డు సత్కారం అందుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ జేఎన్టీయూకే పరిధిలో 162 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అందులో 10 కళాశాలలను అవార్డుకి ఎంపిక చేశారు అన్నారు . వాటిలో ప్రథమ స్థానం లో తమ కళాశాలకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డుగా ఇచ్చి సత్కరించారని తెలిపారు. ఉన్నతి విద్యా మండలి చైర్మన్ రామ్మోహన్ రావు జేఎన్టీయూ కె ఇన్చార్జ్ విసి కె వి ఎస్ జి మురళీకృష్ణ ఎస్ ఆర్ కె ఆర్ గురించి మాట్లాడుతూ కళాశాల నిరంతరం జాతీయస్థాయిలో ఉన్నత ప్రమాణాలు, వసతులు కల్పించే విధంగా యాజమాన్యం సిబ్బంది కలిసి పనిచేస్తున్నారని ప్రశంసించారన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష ,కార్యదర్శులు సాగి ప్రసాదరాజు, సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ లు మాట్లాడుతూ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ స్టాప్ సమిష్టి కృషి ఫలితంగా కళాశాలకు ఇంతటి అరుదైన గౌరవం దక్కిందని ప్రశంసిం చారు. భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో పని చేయాలని కోరారు.

## త్వరలోనే 17,500 కి.మీ. సీసీ రోడ్లు, 10 వేల కి.మీ. డ్రైనేజీల నిర్మాణం : ప్రత్తిపాటి

### -నాదెండ్లలో గ్రామసభలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు



**అక్షర విజేత నాదెండ్ల** గ్రామాల రూపురేఖలు మార్చేలా రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే 17,500 కి.మీ. మేర సీసీ రోడ్లు, 10 వేల కి.మీ. డ్రైనేజీల నిర్మాణమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆ దిశగా స్పష్టమైన కార్యాచరణ కూడా రూపొందించారన్నారు. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరగని రీతిలో ఆంధ్రప్రదేశ్వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకే సారి గ్రామసభలు నిర్వహించడం అందుకు నాందిప్రస్తావనగా పేర్కొన్నారు ప్రత్తిపాటి. శుక్రవారం చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల గ్రామసభలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. గ్రామసభల్లో ప్రజా ఆమోదం పొంది గ్రామాభివృద్ధికి కావాల్సిన పనులను గ్రామసభలోనే ఆమోదించాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఆమేరకే చిలకలూరిపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. ఇందుకు పూర్తివిరుద్ధమైన రీతిలో పాలన సాగించిన మాజీ సీఎం జగన్ రెడ్డి పంచాయతీలు, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు వచ్చిన రూ.13 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించి గ్రామాల్లో బ్లీచింగ్‌కి కూడా డబ్బులు లేకుండా చేశారని, పారిశుద్ధ్య పనులు, వీధి దీపాలు వెలిగేందుకు అవకాశం లేకుండా చేశారన్నారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలనైతే గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తిరిగి గ్రామ సీమలను పునరుత్తేజం చేయడానికి, గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడానికి, పల్లెల్లో ఒక మంచి ఆలోచన విధానంలో మార్పు తీసుకురావడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారు. సిమెంట్ రహదారులు, సైడ్ కాల్వల నిర్మాణంతో పాటు పారిశుద్ధ్యం, రాత్రిపూట విధిగా వీధి దీపాలు వెలగడానికి కావాల్సిన నిధులను విడుదల చేసి గ్రామసీమలు బాపూజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం కలలు నిజం చేసేందుకు గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. చంద్రబాబు 2014-19లో అధికారంలో ఉన్నప్పుడు లోకేష్ నాయకత్వంలో 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. అలానే ఇప్పుడు 2014-19లో ఉన్న అన్ని పథకాలను తీసుకురావడం జరుగుతుందన్నారు. అలానే గ్రామసభల నిర్వహణ ద్వారా అధికారుల్లో జవాబుదారీతనం, అవినీతికి నిర్మూలనకు కూడా అవకాశం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం వచ్చిందని, అధికారులు కూడా బాధ్యతగా పనిచేస్తారన్నారు. గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి ప్రగతిపథంలో నడిపించేందుకే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ శ్రమిస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచితే రైతులు, పేదలు బాగుపడతారన్నారు. పంచాయతీల్లో వైసీపీ పార్టీ వారే 70 % అప్రజాస్వామిక పద్ధతుల్లో గెలిచారని, తర్వాత వాళ్లతో పాటు వైకాపా ఎంపీటీసీలు, ఎంపీపీలు దిక్కు లేకుండా పోయారన్నారు. అప్పులు పాలైపోయారని, ఆత్మహత్య చేసుకునే విధంగా జగన్‌రెడ్డి చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పవన్‌కల్యాణ్ కృషితో పంచాయతీలకు రూ.990 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.454 కోట్లు విడుదల చేశారన్నారు. గ్రామ సీమలను తిరిగి అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని, గ్రామ సీమలు బాగుండాలని నిధులు విడుదల చేశారన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాల మీదనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, నాదెండ్లకే రూ.55 లక్షలు వచ్చాయన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి రూ.100 కోట్ల ప్రతిపాదనలు పంపామన్నారు. అవన్నీ వస్తే ఇంకా ఏ గ్రామంలో కూడా తమకు రహదారి లేదు డ్రైనేజీ లేదు డొంక లేదనే సమస్య రాదన్నారు. బ్లీచింగ్ పౌడర్, విద్యుత్ బిల్లులకు కూడా డబ్బులు లేవని... జగన్‌రెడ్డి మొత్తం దారి మళ్లించారన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి నీరు అందించాలనే ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు అంచనాలు రూపొందించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగి వీలైనంత వరకు నిధులు తీసుకొస్తామన్నారు

## ఉమ్మడి జిల్లా డీసీసీబీ ప్రెసిడెంట్ గా విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

### -సన్మానించిన బండ్ల చంద్రశేఖర్ రెడ్డి

**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డి సి సి బి ప్రెసిడెంట్ గా కొల్లాపూర్ విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, రమ్య ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి శు క్రవారం విష్ణువర్ధన్ రెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు..



# రుణమాఫీపై ఎర్రబెల్లి దుష్ప్రచారం చేయడం సరికాదు



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** రుణమాఫీపై బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేసి దుష్ప్రచారం చేయడం సరైంది కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ లతో కలిసి సంతోష్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతుల గురించి పట్టించుకోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. ధర్నాలో బిఆర్ఎస్ నాయకులు తప్ప ఒక్క రైతు కూడా పాల్గొనలేదన్నారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపారని, రైతులకు క్షమాపణ చెప్పాల్సింది బిఆర్ఎస్ నాయకులు తప్ప సీఎం రేవంత్ రెడ్డి కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 నెలలోనే ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలు అమలు చేసి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు రుణమాఫీ చేస్తున్నామని చెప్పడంతో రైతులు రుణాలను రెన్యువల్ చేసుకోకపోవడంతో కొంతమంది రైతులు నష్టపోయారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పు చేయడం వల్ల అందరికీ రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ పేరుతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు రైతుల వద్దకు పోయే నైతిక హక్కు లేదని తెలిపారు.తొర్రూరు మున్సిపాలిటీలో గత ఎన్నికల ముందు అభివృద్ధి పనులకు టెండర్లు కాకపోయినా ముందస్తు శంకుస్థాపనలు చేశారని అన్నారు. రుణమాఫీ పై రైతుల వద్దకు రావడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చెవిటి సధాకర్,కందాడి అచ్చిరెడ్డి,మోత్కూరు రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, సమయ గౌడ్,తాళ్లపల్లి బిక్షం గౌడ్, ముద్దం విక్రం రెడ్డి,దొంగరి శంకర్, అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్, జలీల్, జగన్, జలగం వెంకన్న,బొలగాని శ్రీనివాస్,రామచంద్రు, మహబూబ్, యూత్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్, తంగళ్ళపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో వర్క్ షాప్ సమావేశం



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో నూతన ఆర్ఓఆర్ చట్టంపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి (వర్క్ షాప్) సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ధరణి, నూతన ఆర్ఓఆర్ చట్టం కమిటీ సభ్యులు సునీల్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ బానోతు మురళి నాయక్,లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భూమి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే నూతన ఆర్ఓఆర్ చట్టం, రూపకల్పనలో ప్రజలు, రైతులు,సీనియర్ అధికారులు, నుండి అభిప్రాయ సేకరణ కోసం ఈ సమావేశాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈరోజు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రజల మధ్యలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రైతులకు సౌకర్యార్థము ఈ నూతన చట్టం రూపొందించుకోవడం జరుగుతుందని, గతంలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు, సమస్యలు పరిష్కారం అవుతాయాన్నారు.

ప్రతి గ్రామానికి సంబంధించి హక్కుల రికార్డు తయారు చేయడం, దాని ద్వారా రైతులకు వివిధ రకాల సౌకర్యాలు కలుగుతాయని, ఏ సమయంలో ఏ విధంగా భూమి కొనుగోలు తదితర విషయాలకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయడం తదితర అంశాలు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, సభ్యులు, రెవెన్యూ మంత్రి, కలిసి నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు.మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ మురళి నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం 80 శాతం వరకు జిల్లాలో భూ సమస్యలు ఉన్నాయని వాటి యొక్క పరిష్కారం నూతన చట్టం ద్వారా అమలు జరుగుతుందన్నారు.కేసముద్రం మండలం, నారాయణపురం, మహబూబాబాద్ మండలం మన్నహాడ్, కంబాలపల్లి, గూడూరు మండలం సీతా నాగారం, లలో ముఖ్యమైన భూ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సునీల్ గారి ద్వారా కోరారు.సమావేశంలో పాల్గొన్న రైతులు వివిధ వర్గాల ప్రజలు , వెంకన్న, ఆర్డీవో తొర్రూరు నరసింహారావు, న్యాయవాది సురేష్, రైతు ఏనుగు వెంకట్ రెడ్డి, మల్లయ్య, బోడ రమేష్, ఐలుమల్లు, మార్నేని వెంకన్న, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఈ చట్టం ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణ చేయాలని, వివిధ ముటేషన్లలో వేరుగా పడిన భూమిని విభజించాలని, మండలాల వారీగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్లను, నియమించాలని, కొందరు సూచనలు తెలిపారు. అంతకుముందు రైతులు ప్రజలు సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాల వారి సందేహాలకు సునీల్ సమాధానాలు ఇచ్చారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు ప్రజలకు అవగాహన కల్పించారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని సమావేశంలో పాల్గొన్న అతిధులు తెలిపారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన చట్టంపై వర్క్ షాప్ సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లా స్థాయిలో వచ్చిన అభిప్రాయాలను రాష్ట్రానికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అన్ని మండలాల తాహసిల్దార్స్, రైతులు, సీనియర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకో డ్రగ్స్ మానుకో



**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో మాదక ద్రవ్య లు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వాజేడు పోలీసులు ప్రజల కు అవగాహన కల్పించారు

ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ లో భాగంగా వాజేడు గ్రామంలో మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా యువత మేలుకో డ్రగ్స్ వదులుకో భవితను మలుచుకో, డ్రగ్స్ మిమ్మల్ని పాతిపెట్టకముందే మీరే వాటిని పాతి పెట్టండి అనే శీర్షిక తో నిర్వహించడం జరిగింది.మాధక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం, గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి ఏదైనా సమాచారం ఉంటే సంప్రదించవలసిన నెంబర్ 8712670120 మీ యొక్క సమాచారం గోప్యంగా ఉంచబడును.డ్రగ్స్ సమాచారం మాకు - నగదు బహుమతి మీకు అనే కాన్సెప్ట్ మీద ఈ యొక్క ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ ప్రోగ్రాం లో వాజేడు ఎస్ఐ హరీష్,సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆర్ఓఆర్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు




**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతన ఆర్ఓఆర్ చట్టం పై నిర్వహించిన వర్క్ షాప్ లో ఆమె పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ లో భాగంగా రెవెన్యూ అధికారులు, రిటైర్డ్ అధికారులు, న్యాయ నిపుణులతో ఆర్ఓఆర్ బిల్లు పై విస్తృతంగా చర్చించారు. ఆర్ఓఆర్ బిల్లు పై అధికారులు, న్యాయ నిపుణుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త ఆర్ ఓ ఆర్ చట్ట యొక్క కాపీ నీ ఇదివరకే సి సి ఎల్ ఏ వెబ్సైట్ లో పబ్లిక్ డొమైన్ లో ఉంచారని, తద్వారా ప్రజల నుండి కూడా సలహాలు, సూచనలు స్వీకరించడానికి అవకాశం కల్పించారని అన్నారు.ఆర్ఓఆర్ బిల్లుపై ప్రజలకు ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని ఆదేశించారు. బిల్లులో గల అంశాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. క్షేత్ర స్థాయిలో కూడా ప్రజల నుంచి ఆర్ఓఆర్ బిల్లు పై సలహాలు సూచనలను స్వీకరించాలని తెలిపారు. అధికారులు తమ రోజు వారి విధుల్లో భాగంగా ఇంతకు ముందున్న 2020 చట్టంలో ప్రజల నుంచి ఎన్నో ఫిర్యాదులను స్వీకరించారని, ఈ క్రమంలో ఎదురైన అనుభవాల ద్వారా కొత్త ఆర్ఓఆర్ బిల్లులో గల అంశాలను అవగాహన పరుచుకోవాలని తెలిపారు. ఆర్ఓఆర్ చట్టపు బిల్లుకు సంబంధించి వివరణలు, నిర్వచనాలు ఇతర అంశాలను అధికారులతో చర్చించారు. ప్రతి ఒక్క అధికారి ఆర్ఓఆర్ పోర్టల్ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్ఓ భుజంగ్ రావు, నిర్మల్, ముధోల్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి లు, రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులు, ఇతర రిటైర్డ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన ఇస్మాయిల్ కు 33,000 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్ళిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నిరంతరం పేదల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శెట్కార్ మల్లికార్జున్ అప్ప, మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్, సోపన్ సార్,యూనిస్ పటేల్, జాఫర్, ఖదీర్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తు స్వీకరణ



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా పరిధిలో అనధికార లేఔట్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు 2020 లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్యక్రమంలో జిల్లాలో మొత్తం 103694 దరఖాస్తులు వచ్చినవి. జిల్లా మొత్తంలో 23 మండలాల్లో 29 టీంలు టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో ఏర్పాటు చేయనైనది. అందులో 5 మున్సిపాలిటీలలో 57911, గ్రామపంచాయతీలలో 21401, సుడా పరిధిలో 21340, హెచ్ఎండిఏ పరిధిలో 3042 దరఖాస్తులు కలవు. ఈ విషయమై కలెక్టర్ కార్యాలయంలో, అన్ని మున్సిపల్ కార్యాలయాలలో తాసిల్దార్ కార్యాలయాలలో, ఇరిగేషన్ కార్యాలయాలలో దరఖాస్తుదారుని సందేహాలను నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శివాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన భక్తులు



అక్షర విజేత, తాండూరు తాండూరు మండలం అంతారం ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మానంతో పాటు ఆలయం ముందున్న స్థలంలో శివాలయం నిర్మించేందుకు భక్తులు ముందుకు వచ్చారు శుక్రవారం ఉదయం శివాలయం నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు వేద పండితులు వెంకట చారి శుక్రవార్ ఆధ్వర్యంలో బి అజయ్ దంపతులు భూమి పూజ నిర్వహించారు పూజా కార్యక్రమానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శాంతు, మాజీ వార్డు సభ్యులు ఎల్ రాజేందర్ రెడ్డి ,ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు పుల్ల ప్రభాకర్ రెడ్డి ,సల్ల సంపత్ కుమార్, కురువ శ్రీనివాస్, కేసి కోటప్ప, పెద్ద కురువ బీరప్ప ,కురువ లక్ష్మణ్, ప్యాట్ల బాలప్ప ,ఉప్పరి నర్సింలు, మేస్త్రి పసుల రవి ,పలువురు భక్తులు పాల్గొన్నారు

# నర్సంపేటలో పాపన్నగౌడ్ జయంతికి బహుజనులు తరలిరండి



అక్షర విజేత నర్సంపేట/ నర్సంపేట పట్టణంలోని పాపన్నగౌడ్ సెంటర్ లో అదివారం జరుగు బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలకు బహుజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) జిల్లా కమిటి ప్రధానకార్యదర్శి బుడిగె మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

విగ్రహకమిటి, మోకుదెబ్బ అద్వర్యంలో నర్సంపేట పట్టణంలో నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని ఖానాపురం మండలం మంగళవారిపేటలో కరపత్రాలను అవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ వేడుకను పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బహుజన సోదరులతో (గౌడ) బైక్ ర్యాలీ పాపన్న గౌడ్ విగ్రహం వరకు జరుగుతుంది. ర్యాలీ అనంతరం పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 11 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. డివిజన్ లోని అన్ని మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి గౌడ్ లు,బహుజన సోదరులు సకాలంలో హాజరై పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మంగళవారిపేట గౌడ సంఘం పెద్దలు,మోకుదెబ్బనాయకులు కోయ్యడి మల్లేశంగౌడ్ , మేర్గు గంగాధర్ గౌడ్ ,మక్కా పెద్ద వెంకన్నగౌడ్ ,బొమ్మగాని నవీన్ గౌడ్ ,రేఖశ్రీనుగౌడ్ ,మోడెం కొమ్మాలుగౌడ్ ,తాళ్ళపెల్లిచిన్న కమాలకర్ గౌడ్ ,తొట్లప్రసాద్ గౌడ్ ,మక్కా రాములుగౌడ్ ,మక్కాలింగన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మునిసిపాలిటీలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్




అక్షరవిజేత,పెబ్బేరు: వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపల్ కార్యాలయం లో అనధికార లే అవుట్ మరియు ప్లాట్లక్రమబద్ధీకరణ కొరకై ఎల్ఆర్ఎస్ కాల్ సెంటర్ లను ఏర్పాటు చేశామని,కావున పెబ్బేరు పురపాలక సంఘంలోని అనధికార లేఅవుట్స్ మరియు ప్లాట్ల క్రమబద్దీకరణ కొరకై ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్,మున్సిపల్ టోల్ ఫ్రీ నెంబర్ 7815957073 మరియు 7989123848 లలో తమ సమస్యల కొరకు సంప్రదించాలని పెబ్బేరు మునిసిపల్ కమిషనర్ ఆదిశేషు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నాం...

**-రుణమాఫీ అయిన వ్యక్తులు ధర్నాలో కూర్చోవడం ఏంటి...**

**-మీకు అయిన రుణమాఫీని తిరిగి వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేయండి..**

**-రుణమాఫీ అయిన వ్యక్తులను ధర్నాలో కూర్చున్న పెట్టుకున్న ఎమ్మెల్యే దానిపై సమాధానం చెప్పాలి...**

**-సాంకేతిక లోపాలతో కొన్ని బ్యాంకుల్లో కాలేవు త్వరలోనే వాటిని పూర్తిచేస్తాం...**

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గురువారం కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రైతులతో కలిసి ధర్నా చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు గత పది ఏళ్ల పాలనలో మీరు రైతులకు ఏం చేశారో చెప్పాలని నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు కేవలం మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను రైతులను పక్కదో పట్టించడం కోసం ఇలాంటి ధర్నాలు చేయడం విడురంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలు రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుంటే అది చూచి జీర్ణించుకోలేక ఇలాంటి ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు కల్లూరు గ్రామానికి చెందిన వనతడుపుల అంజయ్య మాదాపూర్ మాజీ సర్పంచ్ జోగన్ పల్లి మాజీ సర్పంచ్ చిన్న మేట్ పల్లి మాజీ సర్పంచ్ తో పాటు మరికొంతమంది బిఆర్ఎస్ నేతలకు రుణమాఫీ అయ్యింది అలాంటి వ్యక్తులు బూటకపు ధర్నాలో కూర్చోవడం ఏంటని మీకు అయిన రుణమాఫీని తిరిగి మళ్ళీ ప్రభుత్వానికి సరెండర్ చేస్తారని ప్రశ్నించారు గురువారం జరిగిన ధర్నాలో రుణమాఫీ అయినా టిఆర్ఎస్ నాయకులను కూర్చోబెట్టుకోవటం ఏంటని దీనికి ఎమ్మెల్యే సంజయ్ సమాధానం చెప్పాలన్నారు గతంలో మీరు చేస్తామన్న రైతు రుణమాఫీ ఎంత మందికి చేశారో చెప్పాలన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేయడమే కాకుండా పేద ప్రజల సంక్షేమం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు కొన్ని సాంకేతిక కారణాలతో కొన్ని బ్యాంకుల్లో రుణమాఫీ కాలేదని అవి కూడా త్వరలోనే పూర్తవుతాయన్నారు విద్యుత్ సరఫరా విషయంలో మీకంటే మెరుగ్గానే విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ జెడ్పిటిసి సభ్యులు గంగాధర్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు కార్యదర్శి మ్యాకల నర్సయ్య బన్న రాజేష్ సహాయ కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ సోషల్ మీడియా ఇన్చార్జ్ వాస అజయ్ చిట్యాల లక్ష్మీనారాయణ కౌన్సిలర్ సంఘ లింగం సోగ్రాభి కటుకం దివాకర్ రాకేష్ రషీద్ పసుల కృష్ణ ప్రసాద్ మధు నేతి శ్రీనివాస్ కరిపెల్లి అజయ్ క్యాస సంజీవ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేవరపల్లి పంచాయతీ వద్ద గ్రామ సభ రసా బస

**-వైసిపి, టిడిపి నాయకుల మధ్య వాగ్వివాదం చోద్యం చూస్తున్న మండల స్థాయి అధికారులు**





అక్షర విజేత, దేవరపల్లి. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లో ఆయా గ్రామ పంచాయతీల వద్ద శుక్రవారం జరిగిన గ్రామసభకు గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ కె రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం గ్రామ సభలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

, పా రిశుద్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, ఇల్లు స్థలాలు సమస్య ఉందని గత ప్రభుత్వం వారి అనుచరులకు అర్హులు కాని వారికి ఇల్లు కట్టబెట్టారంటూ టిడిపి నాయకులు ఆరోపించారు. కొంతసేపు టిడిపి, వైసీపీ నాయకులా మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం విద్యుత్ సమస్యలకు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా రైతులు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని విద్యుత్ సరఫరాకు సంబంధించి విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై వినియోగదారులు రైతులు ,ప్రజలు ట్రాన్స్కో ఏఈ కృష్ణారావును నిలదీశారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని కార్యదర్శి ఎన్ రవికిషోర్ తెలియజేశారు. మండలంలో గౌరీపట్నం సర్పంచ్ రాయి అన్నపూర్ణ, దుద్దుకూరు గ్రామంలో బొంత నాగమణి, బంధపురం గ్రామంలో, కాట్రగడ్డ పరమేశ్వరరావు, రామన్నపాలెంలో కే బొల్లారం, కృష్ణం పాలెంలో, ఎన్ దుర్గాప్రసాద్, త్యాజం పూడి. కే స్వరూపారాణి, సంగాయిగూడెం ఉషారాణి, చిన్నాయగూడెంలో డేగ పాటీ జ్యోతి రాణి, యాదవోలులో సున్నం నాగవరప్రసాద్, లక్ష్మీపురంలో దోనెల్లి ధనలక్ష్మి, పలంట్లు నూతలపాటి వెంకటరమణ, కురుకూరులో కోయిలమూడి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు గ్రామసభ

ఈ కార్యక్రమంలో ,ఎంపీడీవో ప్రభాకర్ రావు, ఎన్ఆర్ఈజీఎస్ కే శ్రీనివాస్, ఎంఈఓ అప్పారావు, శాఖలకు చెందిన అధికారులు, కూటమి నాయకులు, సుంకర దుర్గారావు, యాగంటి వెంకటేశ్వరరావు, ఉప్పులూరు రాంబాబు, వైసీపీ నాయకులు పి రాంగోపాల్, మాజీ ఎంపీటీసీ కడిమి రాజు, జనసేన నాయకులు కంబాల సత్తిబాబు, చప్పటి శివనాగ ప్రసాద్, పంచాయతీ వార్డు మెంబర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శి, ఎన్ రవి కిషోర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కొట్లాపూర్ లో ప్రసిద్ధి చెందిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని కర్ణాటక మాజీ, బిజెపి,విద్యాశాఖ మంత్రి అరవింద లుంబావాలి కుటుంబ సభ్యులతో దర్శనం



అక్షర విజేత, తాండూరు తాండూరు మండలం కొట్లాపూర్ లో ప్రసిద్ధి చెందిన శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న కర్ణాటక మాజీ విద్యాశాఖ మంత్రి అరవింద లుంబావాలి కుటుంబ సభ్యులు శ్రావణమాసంలో భాగంగా శుక్రవారం కొట్లాపూర్ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని బిజెపి,మాజీ. మంత్రి అరవింద లింబావాలి కుటుంబ సభ్యులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు అమ్మవారి ఆశీర్వాదంతో మా కుటుంబంతో పాటు అందరూ బాగుండాలని అమ్మ దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని మొక్కుకున్నారు మరోవైపు కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ నింపావళి కోట్లాది రూపాయలతో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం అద్భుతంగా నిర్మించిన విషయం తెలిసిందే ఆలయానికి ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలతో ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తూ వస్తున్నారు అమ్మవారి ఆలయం అరవింద లింబావాలి సొంత నిధులతో తీర్చిదిద్దిన విషయం అందరికీ తెలిసిందే శ్రావణమాసంలో భాగంగా అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటకా. రాష్ట్ర మాజీ. బిజెపి, విద్యా శాఖ. మంత్రివర్యులు శ్రీ.అరవింద లింబవాలి చెతుల.మీధుగా శ్రీ .రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో. న్నేషనల్ టెక్వండో ఛాంపియన్ షిప్లో గెలుపొందిన నాకు. మెడల్. మరియు సర్టీ పెకెట్ సన్మానం చేశారు. కృతజ్ఞతలు తెలిపారు

# ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలి



అక్షర విజేత / కొల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కేవలం మహిళలకి కాకుండా పురుషులు కూడా జీరో ఇవ్వాలి అని డిమాండ్ చేశారు ఎక్స్ ప్రెస్ బస్సు గానీ పల్లె వెలుగు బస్సు గాని సీటింగ్ కెపాసిటీ 50 మెంబర్స్ కూర్చోవచ్చు కానీ మహిళలకు ఉచితంగా పెట్టినందుకు 120 మెంబర్స్ మహిళలు బస్ లో ఉన్నారు అని పని ఉన్నా లేకున్నా ఒక కిలోమీటర్ వెళ్లాలన్నా పది కిలోమీటర్లు వెళ్లాలన్న దూర ప్రాంతాలకు వెళ్లాలన్నా బస్సు ఉచిత ఉంది కాబట్టి బస్సులో రద్దీగా ఎక్కుతూ టికెట్లు తీసుకున్న పురుషులకు కనీసం ఒక్క సీటు ఇవ్వకుండా వాళ్లను నిల్చోబెట్టడం ఎంతవరకు సమంజసం అని అందరికీ పురుషులకు మహిళలకు జీరో టికెట్టు వర్తింపచేయాలని ఒకప్పుడు గత ప్రభుత్వంలో మహిళలకు కేటాయించిన సీట్లలోనే కూర్చోవాలని ఒక శ్లోకం రాసి పెడుతుండేవారు కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో పురుషుల సీట్లలో కూడా స్త్రీలే కూర్చుని పురుషులకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారని కాబట్టి ఏది ఏమైనా ముఖ్యమంత్రి పురుషులకు జీరో టిక్కెట్ వర్తింపజేయాలని లేనియెడల పురుషులకు హాఫ్ టికెట్ కేటాయించాలని భారత రాష్ట్ర సమితి తరపున బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు పురుషులను ఇబ్బంది పెట్టకుండా వాళ్లకు కూడా ఖచ్చితంగా జీరో టిక్కెట్ వర్తింపజేయాలని లేనియెడల టోటల్గా ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి వినయ పూర్వకంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కర్త కలర్ మహేష్, రాజు ప్రవీణ్ నవీన్ పాల్గొన్నారు

# భైంసా పట్టణంలోని నర్సింహా నగర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో నూతన ధ్వజ స్తంభ ప్రతిష్టాపన



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి భైంసా కూచిపూడి నాట్య కళా రంగంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీతలు రాధా రాజారెడ్డి లను స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్. మరియు భైంసా పట్టణ ప్రజల తరపున పౌర సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్. మాట్లాడుతూ రాధా రాజా రెడ్డి. కూచిపూడి నృత్యంతో పాటు అనేక నృత్య రకాలను ప్రపంచానికి పరిచయం చేసిన రానున్న తరాలకు గొప్ప మార్గదర్శకులైనారని అన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథి అతిథిగా హాజరైన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్.మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నృత్యకారులుగా ఎదగడానికి వారి జీవితాన్ని ధారపోసిన తపస్సులు రాధా రాజా రెడ్డి దంపతులు అని అన్నారు. భైంసా పట్టణంలో ఆన్లైన్/దూరవిద్య ద్వారా కూచిపూడి నృత్య శిక్షణ కొరకు ఒక కేంద్రాన్ని ప్రారంభించాల్సిందిగా కోరారు. నిర్మల్ కు చెందిన చిన్నారి అల్లాడి ఆరాధ్య లక్ష్మి స్వాగత నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బి. నారాయణరావు పటేల్ ,భైంసా మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్ ,బాబురావు మహారాజ్, రమేష్ మాందాని, నాగనాథ్ పటేల్ వై.గంగారెడ్డి, డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ ,జనార్దన్ రెడ్డి,శేష రావు పటేల్, డాక్టర్ పోశెట్టి, లయన్స్ క్లబ్ నాయకులు శివ బచ్చువార్,జేకే పటేల్ ,. కృష్ణదాస్ డాక్టర్ దుర్గాదాస్, ఆనందరావు పటేల్, దిలీప్, అడ్వకేట్ సాయినాథ్, ప్రముఖ కూచిపూడి నృత్యకారులు. కౌశల్య ,యామిని మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పత్తి పంట లో గులాబి రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చెపట్టాలి





అక్షర విజేత, నంగునూర్ :- నంగునూర్ మండలం సిద్నపేట గ్రామంలో ప్రత్తి పంట పరిశీలన చేసి 130 మంది రైతులకు ఉచితంగా లింగాకర్షక బట్టల పంపిణి చేయడం జరిగింది జాగృతి ప్రాజెక్టు లో భాగంగా యల్డిసి , దేశపాండే మరియు బాయిర్ క్రాప్ సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్తి లో వచ్చు గులాబి రంగు పురుగు యొక్క యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది.బేయర్ క్రాఫ్ సైన్స్ మేనేజర్ డి. లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉన్నదని రైతులు విత్తిన 45 రోజుల నుండి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించడానికి లింగాకర్షక బుట్టలు అమర్చి వరసగా 3 రోజులు బుట్టలలో 8 తల్లిరెక్కల పురుగులు పడడం గమనించిన లేదా 10% శాతం గుడ్డి పూలు లేదా 10% శాతం పురుగు ఆశించిన కాయలు గమనించిన వెంటనె సస్యరక్షణ చర్యలు చేపట్టాలి మరియు గుడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాచనం చేయాలి,మందులు ఉదయం పూట 10 గం లోపు గాని సాయత్రం 7 గం లోపు గాని పిచికారీ చెయ్యాలని చూసించారు. గులాబీ రంగు పురుగు నివారనకు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోఏట్ 0.5 గ్రా లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా క్వినాలోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి కొట్టాలని చూచించారు. పంట చివరి దశలో క్లోరోపైరిఫాస్ మరియు సైపర్ మెత్రిన్ 2 మిలీ లేదా ప్రొఫెనోఫాస్ మరియు సైపర్ మెత్రిన్ 2 మిలీ లీటరు నీటికి కలిపి కొట్టాలని చూచి0చారు.ఎల్డిసి కంపెనీ ప్రతినిధి బి. రాఘవ రెడ్డి మాట్లాడుతూ పత్తి నాణ్యత కాపాడుకొని మంచి దిగుబడి పొందాలని చెప్పారు.దేశపాండే ప్రతినిధిబి.సతీష్మాట్లాడుతూరైతులు అందరూలింగాకర్షక బుట్టలు పెట్టుకోవడం ద్వారా గులాబీ పురుగు నివారణ చేసుకుని మంచి దిగుబడి పొందాలని అదేవిధంగా మీకు దేశపాండే కంపెనీ ఎప్పుడు సహాయ సహకారాలు ఇస్తు0ది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బేయర్ క్రాఫ్ సైన్స్మేనేజర్డి .లక్ష్మినారాయణ, ఎల్డిసి కంపెనీ ప్రతినిధి బి. రాఘవ రెడ్డి, దేశపాండే ప్రతినిధి బి.సతీష్ ,జి. రాజు మరియు రైతులు శంకర్ రమేష్, రాములు మరియు సుమారు 130 రైతులు పాల్గొన్నారు ఈసందర్భంగా 130 మంది రైతులకు ఉచితంగా 8 చొప్పున లింగాకర్షక బుట్టలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

# బి ఆర్ ఎస్ పార్టి నుండి కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు

-ముఖ్య అతిథి గా హాజరై న సిద్దిపేట కాంగ్రెస్ పార్టి ఇంచార్జి పూజల హరి కృష్ణ.

-పార్టీ జండా ను ఆవిష్కరించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ.

-కాంగ్రెస్ పార్టి లొ చేరిన గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు.

-ఘనంగా సన్మానించిన గ్రామస్తులు మరియు గ్రామ కాంగ్రెస్ కమిటీ.





అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లిగ్రామం లొ బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి 200 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి మరియు గ్రామ అధ్యక్షులు సడిమెల బాలయ్య ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు బోధసూ యాదగిరి మరియు యూత్ అధ్యక్షులు సందీప్ 200మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు ముఖ్య అతితి గా వచ్చిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలు మరియు ఏక కాలం లొ 2 లక్ష ల రుణ మాఫీ చూసి ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ లొ చేరుతున్నారని సిద్దిపేట లొ హరీష్ రావు రెండు లక్షల ఋణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా నని చెప్పిన వ్యక్తి గుళ్ళు గోపురాలు తిరుగుతున్నాడని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుని రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ లక్షమని హరీష్ రావు రాజీనామా చేసి చిత్త శుద్ధి నిరూపించుకోవాల ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లొ గ్రామ మాజీ సర్పంచ్ లు బాబురావు. యాదగిరి గౌడ్. సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి. సీనియర్ నాయకులు కాలీముద్దీన్. దాస అంజన్న.బొమ్మల యాదగిరి.ఎలాగందుల యాదగిరి.కౌన్సిలర్ బుచ్చి రెడ్డి. మంద పాండు.మార్క పద్మ మిద్దె రవి పూజలు గోపి కృష్ణ కె. సాంబమూర్తి.మహిపాల్ రెడ్డి. ఎర్ర మహేందర్ చెంది శ్రీనివాస్ ముదిరాజ్ అంజిరెడ్డి. వాహబ్ ఎర్ర బోలు రాజిరెడ్డి చ అజమాత్ రాజేష్ ఖన్నా వనజ జనార్దన్ రెడ్డి నవీన్ ముదిరాజ్ ప్రతాప్. ప్రవీణ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# శ్రీ సాయి మేధ విద్యాలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థుల మేధాశక్తితో అబ్బుర పరిచిన ఇస్రో ప్రయోగ ప్రదర్శన విద్యార్థులకు అభినందించినకరస్పాండెంట్



అక్షరవిజేత, తాండూరు తాండూర్ పట్టణం శివాజీ చౌక్ లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తాండూరు బ్రాంచ్ మేనేజర్ ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యభట్ట రాకెట్ అంతరిక్షంలోకి వెళ్లిన నాటి నుంచి మన జీవన విధానంలో సైన్స్ పరంగా చాలా మార్పులు వచ్చాయన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్యార్థి దశలోనే చాలా మంది సెల్ఫోన్కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధ్యమైనంత వరకు విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన చదువు నేర్పడంతో పాటు దేశభక్తి, దైవభక్తి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి ,మాట్లాడుతూ 2023 ఆగస్టు 23 న, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చంద్రయాన్-3 ల్యాండర్ ను, రోవర్ ను చంద్రుని పై విజయవంతంగా ల్యాండ్ చేయడం ద్వారా ఒక మైలురాయిను చేరుకుందని తెలిపారు.

చంద్రయాన్-3 చంద్రునిపై విజయవంతంగా దక్షిణ ధ్రువం వైపు ల్యాండింగ్ అయిన జ్ఞాపకార్థం, ఈ విజయాన్ని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 23 ను భారత జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్ణయించడం చాలా గొప్ప విషయం అన్నారు. విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి పాఠశాలలో అన్ని విషయాలను నేర్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా పాఠశాల స్థాయిలో చదువుతోపాటు అన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామసభలో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు





**అక్షర విజేత, ద్వారకాతిరుమల**
గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమల గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి ఈ పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా గ్రామసభలు ఏర్పాటు చేశారు. అని అన్నారు. గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు. బిజెపి నాయకులు వాసు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ప్రజలు. పాల్గొన్నారు

# కృష్ణా, తుంగభద్ర నదుల పరవళ్లు.. జూరాల ప్రాజెక్టు 16 గేట్లు ఓపెన్



**అక్షరవిజేత గద్వాల/అయిజ :** మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో నదులకు మళ్లీ వరద మొదలైంది. ఇటు కృష్ణా, అటు తుంగభద్ర నదులు పరవళ్లు తొక్కుతున్నాయి. దీంతో శుక్రవారం జూరాల ప్రాజెక్టు 16 గేట్లను అధికారులు తెరిచారు. ఇన్‌ఫ్లో 89 వేల క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 1,05,042 క్యూసెక్కులుగా నమోదైంది. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 318.260 మీటర్లుగా ఉంది. ప్రాజెక్టు సామర్థ్యం 9.657 టీఎంసీలకుగానూ, ప్రస్తుతం 9.132 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

అలాగే కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో 38,476 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 9,488 క్యూసెక్కులు, ఆర్డీఎస్‌కు ఇన్‌ఫ్లో 36,387, అవుట్‌ఫ్లో 35,700 క్యూసెక్కులు, ఆల్మట్టి డ్యాంకు ఇన్‌ఫ్లో 44,793, అవుట్‌ఫ్లో 44,793 క్యూసెక్కులు, నారాయణపుర ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 42,171, అవుట్‌ఫ్లో 43,332 క్యూసెక్కులుగా నమోదైంది.

# చినమిరం దారి దోపిడీ ముఠా అరెస్ట్...



**అక్షరవిజేత,భీమవరం:** పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం కోపల్లె గ్రామానికి చెందిన కోన రమేష్ s/o ఆంజనేయులు వయసు 21 సంవత్సరాలు ఫోటోగ్రాఫర్ గా పని చేస్తూ హెల్దీ ఫంక్షన్ లో ఫోటోలు తీసి అనంతరం అతని పనిని ముగించుకుని చినమేరం అంబేద్కర్ సెంటర్ మీదుగా అతని మోటార్ సైకిల్ పై వెళ్తుండగా శనివారం గ్రామానికి చెందిన చినమిరం అతని ఇంటికి వెళుతుండగా నలుగురు యువకులు చాకు చూపించి అతని బెదిరించి సుమారు 5000 రూపాయలు సొమ్ముని కాజేయడం జరిగింది అనంతరం బాధితులు భీమవరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అనంతరం పోలీసు వారు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయడం జరిగింది అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం టూ టౌన్ సీఐ కాళీ చరణ్ మాట్లాడుతూ నిందితుల వివరాలు వివరాలు తెలిపారు ముద్దాయిలు:

1.కొడాలి సతీష్ s/o బాస్కర రావు, వయస్సు 20 సంవత్సరాలు, కులము నాయి బ్రాహ్మణులు , కృష్ణ నగర్ కాలనీ, ధను కొండమ్మ గుడి రోడ్, చినమిరం, భీమవరం

2 .బిరుదు గద్ద నరేష్ s/o అంబేద్కర్ సెంటర్ చినమిరం, భీమవరం

3 . గూడపాటి ఉదయ్ కుమార్ s/o ఆమోసు రాజు, వయస్సు 20 సంవత్సరాలు, కులము ఆది ఆంధ్ర క్రిస్టియన్ అంబేద్కర్ సెంటర్, చినమిరం, భీమవరం

4. తెనాలి దావీదు s/o సాల్మన్, వయస్సు 20 సంవత్సరాలు, కులము మాల హైస్కూల్ వద్ద, చినమిరం, భీమవరం పోలీసులు గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు అనంతరం బాధితులు కోల్పోయిన సొమ్ము రికవరీ చేశారు

# రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోండి

## -వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న..

**అక్షర విజేత : కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని మూడు దశల్లో చేపట్టింది. ఆగస్టు 15వ తేదీ వరకు మూడు దశలుగా రుణమాఫీ చేసింది. రూ. 2లక్షల వరకు రుణం తీసుకున్న రైతులందరికీ విడతలవారీగా మాఫీ చేసింది. అయితే కొంతమంది రైతులు రుణమాఫీ అయిందని సంతోషం వ్యక్తం చేస్తుండగా..ఇంకొంతమంది అన్నదాతలు ఆందోళన వ్యక్తం చెందుతుండగా తమకు రుణ మాఫీ అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నా మాఫీ కాలేదంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ అందించేందుకు భరోసా ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లోని వ్యవసాయ శాఖాధికారుల కార్యాలయాల్లో ఏఈవోలు అన్నదాతలకు అందుబాటులో ఉంటూ మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వ్యవసాయ అధికారులే బాధ్యత గా రుణమాఫీ కానీ రైతుల దరఖాస్తులను స్వీకరించి రైతులకు రుణమాఫీ అయ్యేలా సహకరిస్తారని ఏవో తెలిపారు.రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీసుకుని వాటిని క్రాప్ లోన్ వీవర్స్ పోర్టల్లో ఉన్న సమాచారం తో సరిపోల్చి చూస్తారు. అందులో ఉన్న వివరాలను రైతులకు తెలియ చేస్తారని. దీని ద్వారా రైతుకు ఎందుకు రుణ మాఫీ కాలేదో తెలిసిపోతుందనీ. సాకేతిక కారణాలుకూడా ఇందులో తెలిసిపోతాయి అని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న తెలిపారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో రూ. 2 కోట్ల వ్యయంతో చేపట్టిన 33/11 శుక్రవారం రోజున కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, లక్ష రూపాయల రుణమాఫీ కూడా సరిగా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు నేడు అదే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి ఆదరణ పొందుతుంటే ఓర్వలేక ధర్నాల పేరిట ప్రజలను, రైతులను మభ్య పెడుతున్నారని అన్నారు దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని,దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని నిండా ముంచింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని, హామీ ఇస్తే అమలు చేసి తీరుతుందని చెప్పారు..కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి రుణమాఫీ ఆగిపోయిందని త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ మాఫీ చేస్తామని భరోసా ఇచ్చారు
ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com